ప్రజల కోసం.. ప్రకృతి కోసం.. సామాన్యుల గొంతుగా.. సామాజిక సమరంగా..

# ధర్మఘంటి

TELTEL/2012/47103

జాతీయ తెలుగు దిన పత్రిక

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 313 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | ఆదివారం 8 ఫిబ్రవరి 2026 | పేజీలు : 12 | వెల : 3

**Circulated by:** Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar

### వెండి వెలవెల..!
### మళ్లీ భారీగా తగ్గిన రేటు

బంగారం, వెండి ధరల పతనం సామాన్యులకు ఊరటనిస్తోంది. గత కొన్ని రోజులుగా అమాంత పెగిగిన ధరలు ఒక్కసారిగా దిగివస్తున్నాయి. ఇవాళ హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో నేడు కిలో వెండి ధరపై ఏకంగా రూ.20,000 వేలు తగ్గింది. ఈ పరిణామం కిలో వెండి ధర రూ.2,80,000 వద్దకు చేరుకుంది. గత రెండు రోజుల్లోనే వెండి ధర ఏకంగా రూ. 40,000 మేర క్షీణించడం ఇన్వెస్టర్లను, కొనుగోలుదారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

### ఎల్ఐసి ఫలితాలు ఆకర్షణీయం

దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో రూ.12,930 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ.11,008 కోట్ల లాభాలతో పోల్చితే 17 శాతం వృద్ధిని సాధించింది. క్రితం క్యూ3లో ఈ ప్రభుత్వ రంగ దిగ్గజం నికర ప్రీమియం ఆదాయం 17 శాతం పెరిగి రూ.1.26

## రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో
# పడకండి

- ప్రజా సమస్యలపైనే సమరం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
- తెలంగాణ గడ్డపై ప్రస్తుతం ఒక వికృతమైన రాజకీయ క్రీడ నడుస్తోంది
- పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి, మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్
- నేడు అధికార గర్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ గారి వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నారు



హైదరాబాద్

కేవలం తన వైఫల్యాలను హామీల అమలును కప్పిపుచ్చుకోవడానికి కీలకమైన మున్సిపల్ ఎన్నికల వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిట్ల దండకం అందుకున్నారని, రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్ లో పడవద్దని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ గడ్డపై ప్రస్తుతం ఒక వికృతమైన రాజకీయ క్రీడ నడుస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని - మిగతా3లో



### మలేసియా ప్రధాని అన్వర్, నేను ఎప్పటి నుంచో స్నేహితులం

- ప్రధాని నరేంద్ర మోదీ
- ఆయన ప్రధాని కాకముందు నుంచే తనకు పరిచయం ఉందన్న మోదీ
- భారత సంతతి కమ్యూనిటీ ఉన్న రెండో అతిపెద్ద దేశం మలేసియా అన్న మోదీ
- తమిళ సంతతికి చెందిన వారు మలేసియాలో దశాబ్దాలుగా ఉంటున్నారన్న మోదీ

# క్యాష్ పట్టు... ఓటు పట్టు

## ఎన్నికల్లో కాసులతోనే ప్రచారం

- గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీల అభ్యర్థులు వ్యూహాలు
- ఇక ఎన్నికల వేళ ఏరులై పారుతున్న మద్యం, డబ్బు
- కొన్నిచోట్ల అయితే రాజకీయం అసలు రంగు బయటపడుతోంది
- స్థిరాస్తి, మైనింగ్, కాంట్రాక్టర్లు, మద్యం వ్యాపారాల్లో ఉన్నవారు పోటీకి సై అంటున్నారు
- గతంలో ప్రజా జీవితంలో ఉన్నవారు, రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్న ఫ్యామిలీల నుంచే పోటీ చేసేవారు




హైదరాబాద్

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీల అభ్యర్థులు వ్యూహాలు రచిస్తున్నారు. ఇక ఎన్నికల వేళ మద్యం, డబ్బు ఏరులై పారుతోంది. కొన్నిచోట్ల అయితే రాజకీయం అసలు రంగు - మిగతా3లో

## 'రైతే ఎప్పటికీ రారాజు'..

- అమెరికా ఒప్పందంలో స్పష్టం!
- మధ్యంతర వాణిజ్య ఒప్పందం మన దేశీయ వ్యవసాయ రంగానికి ఒక గొప్ప ఊరటను అందించింది
- ఈ ఒప్పందంలో అమెరికా.. భారతీయ ఉత్పత్తులపై విధిస్తున్న దిగుమతి సుంకాలను గతంలో ఉన్న 50 శాతం నుండి ఏకంగా 18 శాతానికి తగ్గించింది



## భారత వ్యాక్సిన్లు రాకపోవడం మా ఆర్థిక వ్యవస్థకు భారంగా మారింది

- భారత్ నుంచి అందుబాటు ధరలో లభించే వ్యాక్సిన్ల సరఫరా నిలిచిపోయిందని వెల్లడి
- వ్యాక్సిన్ల దిగుమతి కోసం వందల మిలియన్ డాలర్లు ఖర్చువుతున్నాయన్న మంత్రి
- కరోనా సమయంలో భారత్ నుంచి కొవిడ్ వ్యాక్సిన్లు వచ్చినట్లు వెల్లడి



## 'చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిన రోజు ఇది

- రైతులకు నష్టం లేదు'- ట్రేడ్ డీల్‌పై గోయల్
- అమెరికా, భారత్ ట్రేడ్ డీల్‌పై పీయూశ్ గోయల్ కీలక వ్యాఖ్యలు
- ఇరు దేశాల బంధాల మధ్య ఇది సువర్ణాధ్యాయమన్న కేంద్రమంత్రి



# బీజేపీతో బీఆర్ఎస్ కలిసిపోయింది

- కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయి
- మోదీని చూసి ఓటేస్తే గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే ఆయన్ను అడగలేం కదా?
- గులాబీ బాస్ కేసీఆర్ రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- వికారాబాద్‌లో సీఎం పర్యటన
- గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేమని వెల్లడి
- అప్పులున్నా ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తున్నాం
- గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన



వికారాబాద్

ఓట్లు కావాలి కానీ ప్రజా సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? రేవంత్ రెడ్డి నిలదీశారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు కోసం రూ.38 వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి పూనుకున్నారని అన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడని చెప్పుకునే కేసీఆర్, రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని, కేసీఆర్ మనోడు కాదని పరాయి వాడని పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారని, ఏపీ మాజీ మంత్రి రోజా పెట్టిన చేపలు పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారని ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు - మిగతా3లో



## రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా గడువు

- గడువులోగా లక్ష్యం నెరవేరకపోతే ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకువస్తుందని వెల్లడి
- యుద్ధానికి తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని అమెరికా హామీ ఇచ్చిందని వెల్లడి
- యుద్ధం ముగింపునకు కచ్చితమైన షెడ్యూల్ కావాలని అమెరికా అడిగిందన్న జెలెన్‌స్కీ

## నగరపాలక సంస్థలుగా మల్కాజిగిరి, సైబరాబాద్

- గ్రేటర్‌లో 6 కొత్త జోన్లు!
- జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించనున్న ప్రభుత్వం
- నగరపాలక సంస్థలుగా హైదరాబాద్, మల్కాజిగిరి
- ఆరుజోన్లకు పరిమితం కానున్న గ్రేటర్ హైదరాబాద్
- 17 ఏళ్ల తర్వాత ప్రత్యేక అధికారి పాలన




హైదరాబాద్

300 డివిజన్లతో దేశంలోనే అతి పెద్ద మహానగరంగా విస్తరించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ)ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 10వ తేదీన మూడు కార్పొరేషన్లుగా విభజించనుంది. ఈ నేపథ్యంలోనే ఆయా కార్పొరేషన్లు ఏ విధంగా ఏర్పాటు కానున్నాయి? వాటి పేర్లు ఏంటి? ఎంత జనాభాతో ఏర్పాటు కాబోతున్నాయనే ప్రశ్నలు హైదరాబాద్ నగరవాసుల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ప్రస్తుత కార్పొరేటర్ల పదవీకాలం పూర్తవనుండటంతో తర్వాత నగర పాలన ఏ విధంగా ఉండనుందనేటువంటి చర్చ ప్రస్తుతం జరుగుతోంది. భాగ్యనగరంలో 17 ఏళ్ల తర్వాత స్పెషల్ ఆఫీసర్ పాలన రాబోతుంది. పాలకమండలి లేనప్పుడు మేయర్‌కు సమాన హోదాలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ప్రత్యేక అధికారులను నియమించి పరిపాలనను నిర్వర్తిస్తుంది. చివరి సారిగా 2008 సెప్టెంబరు 4వ తేదీ నుంచి 2009 డిసెంబరు 4వ తేదీ వరకు ఎస్.పి.సింగ్ కమిషనర్, ప్రత్యేక అధికారి హోదాలో జీహెచ్ఎంసీ పరిపాలన బాధ్యతలను చేపట్టారు. ఆయనకు ముందు అంటే 12 మున్సిపాలిటీలను - మిగతా3లో

## రాజకీయ దురుద్దేశంతో చేసిన ఆరోపణ

- 1980లోనే ఓటరు జాబితాలోకి నా పేరు చేరలేదు
- పౌరసత్వంపై కోర్టుల విచారణ రాజ్యాంగ విరుద్ధం
- అది ఎన్నికల సంఘం పరిధిలోని అంశం
- 1980లోనే సోనియాకు ఓటు హక్కు వచ్చిందనే ఆరోపణ అబద్ధం
- ఢిల్లీ సెషన్స్ కోర్టులో సోనియా తరవు న్యాయవాదులు



## సంపాదకీయం

# పరీక్షలపై చర్చలో మోదీ విలక్షణ మార్గదర్శనం

దేశవ్యాప్తంగా ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, తల్లితండ్రులు ఎదురు చూస్తున్న వార్షిక కార్యక్రమంగా ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించే "పరీక్షా పే చర్చా లేదా పిపిసి (పరీక్షలపై చర్చ)" వేదిక అందరి మన్ననలు పొందుతున్నది. యువభారత రేపటి పౌరుల సక్రమ నిర్మాణానికి, రాబోయే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఈ కార్యక్రమం ఉత్ప్రేరకంగా పని చేస్తున్నది. దేశవ్యాప్తంగా 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీవిద్యార్థులు పాల్గొంటున్న "పరీక్షా పే చర్చా" 2018 ఫిబ్రవరి 16న ప్రారంభమైంది. 10 ఫిబ్రవరి 2025 రోజు నిర్వహించిన 8వ విడత పరీక్షా పే చర్చా కార్యక్రమంలో 3.53 కోట్ల మంది యువత పాల్గొని అత్యధిక ఆన్‌లైన్ నమోదు పొంది 'గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో చోటు సాధించింది. 06 ఫిబ్రవరి 2026 ఉదయం 10 గంటలకు దేశ ప్రధానమంత్రి నిర్వహించిన 9వ విడత 'పరీక్షా పే చర్చా' కార్యక్రమంలో 4.5 కోట్ల విద్యార్థులు, 24.8 లక్షల ఉపాధ్యాయులు, 6.15 లక్షల తల్లితండ్రులు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. కోయంబత్తూర్, ఛత్తీస్‌గఢ్, రాయ్‌పూర్, దేవ్ మోగ్రా, గువాహటీల నుంచి ఈ కార్యక్రమం ఆన్‌లైన్‌లో నిర్వహించడం, అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు నేరుగా చూడగలగడం, ప్రేరణ పొందడం జరుగుతోంది. రాబోయే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి సంబంధించిన పలు అంశాలను మోదీ వాక్కుల రూపంలో ఈ వేదిక వివరిస్తున్నది. మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రచించిన "ఎగ్జాం వారియర్స్" అనే పుస్తకం ప్రేరణగా ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది. 06 ఫిబ్రవరి 2026న నిర్వహించిన కార్యక్రమంలో పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే అర్థం లేని భయాలు, అనవసర ఒత్తిడి, అసంబద్ధ అనుమానాలు లాంటి అంశాల పట్ల సరైన సమాధానాలను నేరుగా మోదీ ద్వారా పొందడం జరిగింది. సానుకూల దృక్పథం పెంపొందించుకోవడం, పట్టుదలతో చదవడం, ఏకాగ్రతను పెంచుకోవడం, సమయ పాలన పాటించడం, మానసిక ఆరోగ్యం పొందడం, ఆత్మవిశ్వాసం పెంచుకోవడం, ఉన్నత లక్ష్యాలను సాకారం చేసుకోవడానికి క్రమశిక్షణతో చదవడం, ప్రశాంతంగా పరీక్షా హాలులోకి ప్రవేశించడం లాంటి అంశాల పునాదిగా కొనసాగిన ఈ కార్యక్రమం ఫలితంగా ఉత్తమ ఫలితాలు పొందడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలు ధైర్యంగా రాయడానికి కావలసిన మానసిక ప్రశాంతతలు, సరైన చిట్కాలు, పోషకాహార ప్రాముఖ్యత, అందరి నుంచి విని మనదైన శైలిలో సాగడం, విద్యతో పాటు నైపుణ్యాలు నేర్చుకోవడం, జీవన నైపుణ్యాలు అలవరచుకోవడం లాంటి పలు ఆసక్తికరమైన సూచనలు, విద్యార్థులు అడిగిన ప్రతి ప్రశ్నలకు మోదీ ధీటైన సమాధానాలు, బాల కవుల కవితలు, పిల్లలు గీసిన బొమ్మలు, పాడిన పాటలతో ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా, ఆచరణ యోగ్యంగా కొనసాగడం ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంచడానికి, ఉత్తమ ఫలితాలను చేజిక్కించుకోవడానికి విద్యా మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ "పరీక్షా పే చర్చా" కార్యక్రమం చక్కగా ఉపయోగపడుతున్నది. 03 అక్టోబర్ 2014 రోజు భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన మరో వినూత్న కార్యక్రమం "మన్ కీ బాత్ (మనసులో మాట)" ద్వారా ఆల్ ఇండియా రేడియోలో ప్రసారం అయ్యింది. అప్పటి నుంచి ప్రతి నెల చివరి ఆదివారం రోజు ఉదయం 11 గంటలకు ఈ రేడియో ప్రసారం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 23 జాతీయ భాషలు, 31 మాండలికాల్లో ప్రసారం అవుతున్నది. వీటికి తోడుగా ఇంగ్లీష్‌తో పాటు 11 అంతర్జాత భాషల్లో కూడా ప్రసారం కావడం విశేషం. 30 ఏప్రిల్ 2023 రోజు 100వ మన్ కీ బాత్ ప్రసారం అయ్యింది. 25 జనవరి 2026 రోజు నిర్వహించనున్న మన్ కీ బాత్ కార్యక్రమం 130 ఎపిసోడ్‌గా నిలువనుంది. 27 జనవరి 2015 రోజు ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా హాజరు కావడం, 19 సెప్టెంబర్ 2019 రోజు లా మంగేష్కర్ ప్రత్యేక అతిథిగా హాజరు కావడం గమనార్హం. ప్రతి మాసం ప్రసారం అవుతున్న ఈ రేడియో కార్యక్రమంలో కనీసంగా 23 కోట్ల మంది వింటున్నారు. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలపై ప్రజలతో నేరుగా కనెక్ట్ కావడం వల్ల ప్రజలు చైతన్యవంతమగు కావడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిపించడం, ప్రత్యేక అర్హతలు ఉన్న పౌరులను ప్రస్తావించడం, గ్రామీణులతో నేరుగా మాట్లాడడం, స్ఫూర్తిదాయక కథలు చెప్పడం, విజయ రహస్యాలను ప్రస్తావించడం, స్వచ్ఛ భారత్/బేటీ బచావో బేటీ పడావో/ఆత్మ నిర్భర్ భారత్ లాంటి అంశాలను వివరించడం, నైపుణ్యాల వృద్ధి ఆవశ్యకతను వివరించడం, యువతను మేల్కొల్పడం లాంటి లక్ష్యాలను ఈ కార్యక్రమం సుసాధ్యం చేస్తున్నది. భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఓ ప్రత్యేకమైన వ్యక్తిత్వం కలిగిన ధీరుడు. దేశాభివృద్ధికి గట్టి పునాదులు వేస్తూ, వికసిత్ భారత్ కలల సాకారానికి ప్రజలను భాగస్వామ్యం చేయడానికి తన వంతు విలక్షణ కార్యక్రమాలను నిర్వహించడం శుభ పరిణామం. శాస్త్ర సాంకేతిక విప్లవ ఫలాలను వినియోగించుకుంటూ ప్రతి నెల ఒకసారి రేడియో ద్వారా, ప్రతి ఏట ఫిబ్రవరి మాసంలో "పరీక్షా పే చర్చా" నిరాటకంగా అనర్గళంగా నిర్వహించడం సముచితం, అద్వితీయం, అమోఘం, అనుసరణీయం, అభినందనీయం. మన నరేంద్రుడు చూపిన మార్గంలో పిల్లలు వార్షిక పరీక్షలు రాసి తమ ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని కోరుకుందాం.

# నిజాం లొంగుబాటులో కె.ఎం. మున్షీ అసమాన ప్రతిభ

నిజాం కబంధ హస్తాల నుండి హైదరబాదు సంస్థానం విముక్తి పొందడానికి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ ఉక్కు సంకల్పం గురించి తెలియని తెలంగాణ వారుండరు. తెలంగాణ విమోచన లేదా విలీన ప్రక్రియ వెనక మరో మేధావి, కార్యసాధకుని అకుంఠిత కృషి గురించి చాలా మందికి తెలియదు. ఆయనే కె.ఎం.మున్షీ. బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్యం ఇచ్చిన సమయంలో.. మూడు సంస్థానాలు ఇండియాలో కలవలేదు. అవి కాశ్మీర్, జునాఘడ్, హైదరా బాద్ (నైజాం). ఆ పరిస్థితుల్లో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్... ప్రత్యేక శ్రద్ధపెట్టి... జునాఘడ్ సంస్థానాన్ని భారత్‌లో కలిసేలా చేశారు. నైజాం నవాబ్ మాత్రం విలీనానికి ఒప్పుకోలేదు. అప్పట్లో రాజాకార్ల పేరుతో ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసిన ఖాసిం రజ్వీ... మారణకాండకు తెగబడ్డారు. ఈ క్రమంలోనే "ఆపరేషన్ పోలో," పేరుతో నాటి భారత హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ నేతృత్వంలో "పోలీసు చర్య" చేపట్టడం జరిగింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, కె. ఎం. మున్షీకి హైదరాబాద్ రాచరిక రాష్ట్రంలో ట్రేడ్ ఏజెంట్ (ఏజెంట్-జనరల్) పదవి ఇవ్వ బడింది. మున్షీ జనవరి 5, 1948న హైదరాబాద్‌కు రావడంతో హైదరాబాద్ స్టేట్ రిసెప్షన్ మరియు బోలారమ్‌లోని ఇండియన్ ఆర్మీ యూనిట్ల గౌరవ గార్డుతో ఘనంగా జరిగింది. ఈ సమయంలో నిజాం తన రాష్ట్రాన్ని ఇండియన్ యూనియన్ నుండి స్వతంత్రంగా ఉంచడానికి ప్రయత్ని స్తున్నాడు, సహాయం కోసం కొత్తగా సృష్టించబడిన పాకిస్తాన్‌కు రహస్య సంకేతాలను కూడా పంపాడు. ఇటువంటి కుట్రలు భారత యూని యన్‌కు ఎదురయ్యే అనివార్యమైన ప్రమాదాన్ని తెలుసుకున్న డాక్టర్ మున్షీ, నిజాం చేస్తున్న చర్యల గురించి సర్దార్ పటేల్‌కు తెలియ జేసేవారు. భారత గూఢచార దళం అంత పటిష్టంగా లేక. నిజాం సైనిక దళాలను గురించి సరైన అంచనా వేయలేక పోయారు. ఈ పనిని ఏజెంట్ "జనరల్ కే.ఎం. మున్షీ" సుగమం చేశారు. వారు, హైదరా బాద్ సైన్యంలోని ఒక అధికారిని లోబరచుకొన్నారు. అతని ద్వారా హైదరాబాద్ సైన్యపు వివరాలను స్పష్టంగానూ ? ఖచ్చితంగానూ తెలిశాయి. ఈ సమాచారం భారత సైన్యానికి ఎంతో ఉపకరించింది. అంతే కాదు "జే.ఎన్. చౌదరి"కి హైదరాబాద్ సునాయాసంగా జయించగలం అన్న సంపూర్ణ విశ్వాసం ఏర్పడింది. కె.ఎం.



మున్షీ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త మరియు భారతీయ విద్యాభవన్ స్థాపకుడు ప్రజాదరణ పొందిన నవలా రచయిత.కన్నయలాల్ మాణిక్‌లాల్ మున్షీ (డిసెంబరు 30, 1887 – ఫిబ్రవరి 8, 1971) డిసెంబరు 30, 1887న ఇప్పటి గుజరాత్ రాష్ట్రంలోని బారుచ్‌లో జన్మించారు. బారుచ్, వడోదరలలో అభ్యసించి జాతీయో ద్యమంలో ప్రవేశించారు. 1937లో బొంబాయి రాష్ట్ర మంత్రిగా పదవి నిర్వహించారు. అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీలో సభ్యుని గా మున్షీ డా. అంబేద్కర్‌తో కలిసి 'ప్రాథమిక హక్కుల' సూత్రాన్ని వ్యక్తీకరించిన ముసాయిదాను సంయుక్తంగా రాయడం ద్వారా తన ముద్రను వేశారు. సంస్థానాల విలీనీకరణ సమయంలో మొండికేసిన హైదరా బాదు నిజాంపై చర్యలు తీసుకోవడానికి భారతప్రభుత్వ దూతగా వచ్చిన మున్షీ సమస్యను చక్కగా పరిష్కరించి ప్రసిద్ధి చెందారు. భారత రాజ్యాంగ రచనలో కూడా భాగస్వాము లైనారు. ఆ తర్వాత జవహార్‌లాల్ నెహ్రూ మంత్రివర్గం లో ఆహార,వ్యవసాయ శాఖ మంత్రిగా, ఉత్తరప్రదేశ్ గవర్నరుగా పని చేశారు. చివరి దశలో కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చి రాజగోపాల చారితో కల్సి స్వతంత్రపార్టీని స్థాపించారు. సాహితీవేత్తగా రాణిస్తూ భారతీయ విద్యాభవన్‌ను ప్రారంభిం చారు. 1948 ఫిబ్రవరిలో నిజాం ప్రభుత్వాన్ని హస్తగతం చేసు కోవడానికి ప్రణాళికకు "పోలో" అని నామకరణం చేశారు. హైదరాబాద్ "పోలో" అనే ఒక క్రీడకు ప్రసిద్ధి. అందువల్ల దానికి "పోలో" ఆటలా సైనిక చర్య జరుపుతామని ఆ పేరు పెట్టారు. 1948 జూలై నెల చివరికంతా "ఆపరేషన్ పోలో" ఏర్పాట్లు? ప్రణాళిక సర్వమూ సిద్ధమ య్యాయి. 22వేల సైన్యానికి 22 రోజులకు సరిపడా ఆహార పదార్థాలు సిద్ధమ య్యాయి. మేజర్ "జనరల్ జయంత్ నాథ్ చౌదరి" ఈ సైనిక చర్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా నియమితులయ్యారు. పోలీసు చర్య ఐదు రోజుల్లో ముగిసింది. భారత సైన్యం 10 మంది సైనికులను కోల్పోయింది.1373 మంది రజాకార్లు హతమయ్యారు. మరో 1911 మంది బందీలుగా పట్టుబడ్డారు. హైదరాబాదు సైన్యంలో 807 మంది చనిపోగా, 1647 మంది పట్టు బడ్డారు. తాను ఓటమి అంచుల్లో ఉన్నట్లు గమనించి నిజాం నవాబు దిక్కుతోచని స్థితిలో లేక్‌వ్యూ అతిథి గృహంలో బంధించిన భారత ఏజెంట్ మున్షీని కలిసి లొంగిపోతున్నట్లు ప్రకటించాడు. దీనితో ఆపరేషన్ పోలో విజయవంతమైంది. సెప్టెంబర్ 13న జె.ఎన్.చౌదరి నాయకత్వాన ప్రారంభమైన దాడి సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగిపోవడంతో పూర్తయింది. ఆతని ప్రధానమంత్రి మీర్ లాయిక్ ఆలీ, రజాకార్ల నాయకుడు ఖాసిం రజ్వీ అరెస్టయ్యారు. సెప్టెంబర్ 23న భద్రతా సమితిలో తన ఫిర్యాదును నిజాము ఉపసంహరించు కున్నాడు. హైదరాబాదు భారతదేశంలో విలీనం అయినట్లుగా ప్రకటించాడు. వెర్ని వసూలత్, స్నేహసంభ్రమ, భగ్న పాదుక, తపస్విని ఈ నవలలను మన దేశ భాషలకే కాక ఇతర దేశ భాషల్లోకి అనువదించారు. కాంగ్రెస్ పార్టీలో సర్దార్ వల్లభాయ్ పటేల్ , మహాత్మగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ లాంటి ప్రముఖుల అభిమానాన్ని చూరగొన్నారు. 1971ఫిబ్రవరి 8న మరణించారు.

## అంగరంగ వైభవంగా

# శ్రీశైల బ్రహ్మోత్సవాలు

తెలుగు నేలపై కొలువైన దివ్యక్షేత్రం శ్రీశైలం. జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఒకే గిరిశృంగం మీద వెలసిన పరమ పవిత్ర స్థలంగా భాసిల్లుతున్న క్షేత్రం. పన్నెండు జ్యోతిర్లింగాలలో రెండవది, శ్రీభ్రమరాంబా దేవికి నెలవైన శక్తిపీఠం. శైవక్షేత్రాల్లో తలమానికం. మల్లికార్జున మహాలింగ చక్రవర్తి కొలువై ఉండి, సకల లోకారాధ్యంగా, త్రైలోక్య పూజితంగా విరాజిల్లు తున్నది. సంకల్ప, పూజా సందర్భాలలో శ్రీశైలానికి ఏ దిగ్భాగంలో ఉన్నామో భగవంతునికి తెలియ చేసుకునే సాంప్రదాయాన్ని బట్టి క్షేత్ర ప్రాధాన్యత స్పష్టం అవుతున్నది. పురాణాల్లో వర్ణితమైన ఎనిమిది శృంగాలతో, నలభై నాలుగు నదులు, అరవై కోట్ల తీర్థరాజాలు, పరాశర, భరద్వాజాది మహర్షుల తపోవన సీమలతో, చంద్ర, సూర్య కుండాది పుష్కరిణులతో, లతలు, వృక్ష సంతతులు, అనేక లింగాలు, అద్భుత ఔషధాలు కలిగి శ్రీశైల మల్లన్న దేవుని సన్నిధికి చేర్చే దారి అత్యంత ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభివందనం చేస్తూ వేదఘోషను ప్రతిధ్వ నింప చేస్తూ, పాతాళగంగ నామాంకిత అయిన కృష్ణవేణీ నది ఈ ప్రదేశంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్నది. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసా ల్లోనూ శ్రీశైల వైభవం వర్ణించ బడింది. కృతయుగంలో హిరణ్య కశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడు. పురాణాల ప్రకారం సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు భక్తితో స్థాపించిన సద్యోజాత లింగం, పంచపాండవ లింగాలు పూజార్హత కలిగి అలరారు తున్నాయి. సంస్కృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథాల్లో ఈ క్షేత్రాన్ని గురించిన వర్ణనలున్నాయి. పలు భాషల కవులు క్షేత్ర ప్రాధాన్యతను అభివర్ణించారు. స్కాంద పురాణంలోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది. ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆది శంకరులు కొంత కాలం ఇక్కడ తపస్సు చేసి, శివానంద లహరిని రచించి, మల్లి కార్జునుడికి సమర్పించి, భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు. దత్తావతార పరంపరలో భక్తుల పూజలందుకొనే నృసింహ సరస్వతీ స్వామి శ్రీశైల మహత్యాన్ని వివరి స్తూ తన పాదుకల్ని పట్టుకొన్న తంతుడు అనే భక్తుడికి ఈ క్షేత్ర దర్శన భాగ్యాన్ని కలిగించినట్లు గురుచరిత్ర చెబుతోంది. నృసింహ సరస్వతి స్వామి ఇప్పటికీ కదళీవనంలో గుప్తరూపంలో ఉన్నట్లు దత్తాత్రేయ భక్తులు విశ్వసిస్తారు. శ్రీశైల క్షేత్రాన్ని దర్శించి ఇక్కడి మఠాలలో ఉన్న సాధకులు, యోగుల వసతి కోసం క్రీస్తుపూర్వం నుంచి అనేక రాజవంశాలు ఎన్నో దానాలను గావించి నట్లు శిలాశాసనాలు, చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఇక్ష్వాకులు, శాతవాహనులు, విష్ణుకుండినులు, పల్లవులు, రాష్ట్ర కూటులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు,



విజయనగర సామ్రాజ్యాధీశులు, భ్రమరాంబికా సమేతులైన మల్లికార్జునుణ్ణి దర్శించి భక్తుల సౌకర్యాలకు ఎన్నో ఏర్పాట్లు, అశేష వస్తుసంపదలు సమర్పించారు. శ్రీశైలంలో పంచ మఠాలు ప్రాచీన మైనవి. మొదటిదైన ఘంటామఠం – శ్రీశైల ఆలయానికి వాయువ్య దిశగా ఉంది. శివ సాధకుడైన ఘంటాకర్ణ సిద్దేశ్వరుడు తన శిష్యులతో కలిసి దీనిని ఏర్పాటు చేశారు. రెండోదైన విభూతి మఠం, శ్రీకృష్ణ దేవరాయల కాలపు వీరశైవుడైన శాంతి మల్లయ్య అనే వ్యక్తి పేరు మీదుగా ఏర్పడినట్లు పరిశోధనలు వివరిస్తున్నాయి. మూడోదైన రుద్రాక్ష మఠాన్ని మల్లి శంకరస్వామి అనే భక్తుడు నిర్మించాడని తెలుస్తోం ది. ఇక్కడికి వచ్చే భక్తులకు అతడు రుద్రాక్షలను పంచిపెడు తుండేవాడని స్థానికులు చెబుతుం టారు. నాలుగోదైన సారంగ మఠాన్ని సారంగేశ్వరముని నిర్మించాడని చరిత్ర చెబుతోంది. దీనికి సంబంధించిన లిఖిత ఆధారంగా క్రీ.శ.1585 నాటి శాసనం మఠంలో లభ్యమైంది. అయిదోదైన నంది మఠంలో నందికేశ్వరుడు అనే యోగి సుదీర్ఘకాలం జీవించాడు. ఇది ఘంటా మఠానికి వైపు ఉండేది. ఇవే కాకుండా శ్రీశైలంలో పలు మఠాలు ఉండేవి. వాటిలో వీరశైవ సిద్ధాంత భిక్షావృత్తి మఠం ప్రసిద్ధమైంది. క్రీ.శ. 1518లో దీనిని సిద్ధ భిక్షావృత్తి భార్య, శిష్యుడు పర్వతయ్యలు ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. దీనికి చాలాకాలం ముందే 3వ కుళోత్తుంగ చోళుడు ఒక మఠాన్ని క్రీ.శ. 1178-1216 మధ్య కాలంలో ఏర్పాటు చేసినట్టుగా చరిత్ర చెబుతోంది. వటసిద్ధి మఠం, చంద్రమఠం, కమరీ మఠం అనే మఠాలు భక్తులకు అన్నవసతి ఏర్పాటు చేసిన ట్టుగా తెలుస్తోంది. ఇంకా అనేక మఠాలు పదహారో శతాబ్దికి పూర్వం నుంచే ఇక్కడ ఉన్నాయి.ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీశైల క్షేత్రంలో ఫిబ్రవరి 8తేదీ నుండి నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా 8న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీశైలం క్షేత్ర మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీఎం పట్టువస్త్రాలు అందజేస్తారు. 15వ తేదీన మహా శివరాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు. ప్రభోత్సవం, నంది వాహన సేవ. లింగోద్భవ కాలంలో మహారుద్రాభిషేకం, కళ్యాణోత్సవం నిర్వహించ నున్నారు. ఈ ఉత్సవాల్లో స్వామి వారు వివిధ వాహనాలను అధిరోహించి, తిరు వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అనుగ్రహం కలిగిస్తారు. ప్రత్యేకించి మహాశివరాత్రి నాడు స్వామి వారికి ప్రభోత్సవం, నందివాహన సేవలతో పాటు అనేక విశేష కార్యక్రమాలను నిర్వహిస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ కారణంగా స్వామి వారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఉంటుంది. జ్యోతిర్ముడి కలిగిన శివ స్వాములకు మాత్రమే నిర్దిష్ట వేళల్లో ఉచిత స్పర్శ దర్శనానికి అవకాశం ఉంటుంది.

# భారత వ్యాక్సిన్లు రాకపోవడం మా ఆర్థిక వ్యవస్థకు భారంగా మారింది

పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ నుంచి అందుబాటు ధరల్లో లభించే వ్యాక్సిన్ల సరఫరా నిలిచిపోవడం పాకిస్థాన్‌కు ఆర్థికంగా భారంగా మారిందని ఆ దేశ ఆరోగ్య మంత్రి ముస్తఫా కమల్ వెల్లడించారు. భారత వ్యాక్సిన్లు గత ఏడాది నుంచి రావడం లేదని అన్నారు. వీటి దిగుమతి కోసం వందల మిలియన్ డాలర్లు ఖర్చవుతోందని, ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు పెను భారంగా మారిందన్నారు.

ప్రస్తుతం ప్రతి సంవత్సరం 400 మిలియన్ డాలర్లతో వ్యాక్సిన్లను దిగుమతి చేసుకుంటున్నామని, వీటిలో 49 శాతం ఖర్చులను 'గావీ' (గ్లోబల్ అలయన్స్ ఫర్ వ్యాక్సిన్ అండ్ ఇమ్యునైజేషన్) ద్వారా పని చేసే అంతర్జాతీయ సంస్థలు, మిగతా 51 శాతం ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు. స్థానికంగా వ్యాక్సిన్ ఉత్పత్తి ప్రారంభించకపోతే 2031 నాటికి దిగుమతి కోసం రూ.10 వేల కోట్ల వరకు ఖర్చు పెట్టాల్సి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పటికి వ్యాక్సిన్ల



సరఫరాకు అంతర్జాతీయ సహకారం ముగిసిపోతుందని అన్నారు. అత్యంత పేద దేశాల్లోని పిల్లలకు వ్యాక్సిన్ అందించడానికి 'గావీ' పనిచేస్తుంది. 'గావీ' సాయంతో పాకిస్థాన్ అత్యంత చౌకగా టీకాలను సేకరించేది. వీటిలో ఎక్కువగా భారత్ నుంచే వస్తాయని, అవి అందుబాటు ధరల్లో ఉంటాయని పాకిస్థాన్ మంత్రి వెల్లడించారు. కరోనా సమయంలో లక్షలాది కొవిడ్ వ్యాక్సిన్లను భారత్ నుంచి సేకరించడానికి 'గావీ' సహాయం చేసిందని అన్నారు. పాకిస్థాన్ ప్రభుత్వం ప్రస్తుతం పౌరులకు 13 రకాల వ్యాక్సిన్లను ఉచితంగా అందిస్తోంది. అయితే ఏ వ్యాక్సిన్‌ను కూడా స్థానికంగా ఉత్పత్తి చేయడం లేదు. 24 కోట్ల జనాభాతో ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన ఐదో దేశంగా పాకిస్థాన్ ఉంది. ప్రతి సంవత్సరం 62 లక్షల జననాలు నమోదవుతుండటంతో వ్యాక్సిన్లకు డిమాండ్ పెరిగింది.

# 'చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిన రోజు ఇది

భారత్ అమెరికా మధ్య కుదిరిన తాత్కాలిక వాణిజ్య ఒప్పందం దేశ ఆర్థికాభివృద్ధి దిశలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఈ రోజు భారత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజని ఆయన పేర్కొన్నారు. శనివారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, ఒప్పందం వల్ల రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కళాకారులు, యువతకు భారీ లాభాలు చేకూరనున్నాయని స్పష్టం చేశారు. అమెరికా ఇప్పటివరకు భారత ఎగుమతులపై విధిస్తున్న 50 శాతం సుంకాలను గణనీయంగా తగ్గించి 18 శాతానికి తీసుకువచ్చిందని గోయల్ వెల్లడించారు. అంతేకాదు, కొన్ని కీలక వస్తువులపై సున్నా శాతం సుంకాలు విధించనున్నట్లు చెప్పారు. దీంతో భారత ఎగుమతిదారులకు ప్రపంచంలోనే అతిపెద్ద 30 ట్రిలియన్ డాలర్ల అమెరికా మార్కెట్ మరింతగా తెరుచుకుందని తెలిపారు. "భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే ప్రయాణంలో ఇది కీలక దశ. ప్రధాని నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఫిబ్రవరి 2025లో ప్రారంభమైన చర్చలు ఇప్పుడు ఫలితాన్నిచ్చాయి. భారత ఉత్పత్తులకు అమెరికా మార్కెట్‌లో అపూర్వ అవకాశాలు లభించనున్నాయి" అని మంత్రి పేర్కొన్నారు.

**మేకిన్ ఇండియాకు మరింత బలం**

ఈ ఒప్పందం వల్ల ముఖ్యంగా శ్రమాధారిత రంగాలకు ఎక్కువ లాభం ఉంటుందని గోయల్ చెప్పారు. వస్త్రాలు, దుస్తులు, లెదర్, పాదరక్షలు, బొమ్మలు, రత్నాలు,



ఆభరణాలు, ప్లాస్టిక్, రబ్బర్ ఉత్పత్తులు, హోమ్‌డెకర్, యంత్రాల తయారీ రంగాల్లో ఎగుమతులు గణనీయంగా పెరిగే అవకాశముందని తెలిపారు. వీటి ద్వారా లక్షలాది ఉద్యోగాలు సృష్టి అవుతాయని, ముఖ్యంగా మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. జెమ్స్ అండ్ జ్యువెలరీ, జనరిక్ ఫార్మాస్యూటికల్స్, విమాన భాగాలు వంటి కొన్ని ఉత్పత్తులపై అమెరికా సుంకాలను పూర్తిగా రద్దు చేయనున్నట్లు గోయల్ వెల్లడించారు. దీంతో భారత తయారీ రంగం పోటీతత్వం పెరిగి మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి మరింత బలం చేకూరుతుందని అన్నారు.

**గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం**

రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ పడలేదని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. భారత రైతుల వ్యవసాయ ఉత్పత్తులు అమెరికాకు సున్నా సుంకంతో ఎగుమతి కానున్నాయని, అయితే అమెరికా రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో ఎలాంటి సుంక రాయితీలు ఇవ్వలేదని తెలిపారు. అలాగే జన్యుమార్పిడి (+వీ) ఆహార ఉత్పత్తులకు భారత మార్కెట్‌లో అనుమతి ఉండదని చెప్పారు. భారత్ నుంచి మసాలా దినుసులు, టీ, కాఫీ, కొబ్బరి నూనె, జీడిపప్పు, అరటి, మామిడి, అనాస, అవకాడో, పుట్టగొడుగులు, పలు పండ్లు, కూరగాయలు, బేకరీ ఉత్పత్తులకు కూడా భారీ అవకాశాలు లభించనున్నాయని మంత్రి వివరించారు. దీని వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు.

**భారత ఆర్థిక వ్యవస్థకు ఊతం**

"భారత రైతులు, ఎంఎస్ఎంఈలు, కళాకారులు, శిల్పులు ఎవరికీ నష్టం జరగదు. మేము వారి ప్రయోజనాలను పూర్తిగా కాపాడాం. ఈ ఒప్పందం వారికే లాభం చేకూరుస్తుంది" అని గోయల్ చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంభల్‌కు చెందిన ఓ హస్తకళాకారుడు ఇప్పుడైనా తమ ఉత్పత్తులకు కొత్త ఆర్డర్లు వస్తాయని ఆనందం వ్యక్తం చేశాడని గోయల్ ఉదాహరణగా చెప్పారు. ఇలాంటి చిన్న వ్యాపారులు, కళాకారులకు ఈ ఒప్పందం ఆశాకిరణంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అమెరికా, భారత్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి ప్రస్తుత 191 బిలియన్ డాలర్ల నుంచి 500 బిలియన్ డాలర్లకు పెంచాలనే లక్ష్యంతో వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. దీర్ఘకాలంలో ఇది భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ఊతమిస్తుందని పేర్కొన్నారు.

# రాజకీయ దురుద్దేశంతో చేసిన ఆరోపణ

భారత పౌరసత్వాన్ని పొందడానికి మూడేళ్లు ముందే, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చారనే అభియోగాన్ని సోనియా తరఫు న్యాయవాదులు ఖండించారు. 1980లోనే న్యూఢిల్లీ పరిధిలో ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారనే ఆరోపణ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని ఢిల్లీ సెషన్స్ కోర్టుకు వారు తెలిపారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు అడ్వకేట్, సెంట్రల్ ఢిల్లీ కోర్ట్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వికాస్ త్రిపాఠి సోనియాగాంధీపై ఈ ఆరోపణ చేశారు. ఈ మేరకు అభియోగంతో తొలుత 2025 సెప్టెంబరు 11న ఆయన ఢిల్లీలోని మెజిస్టీరియల్ కోర్టులో క్రిమినల్ ఫిర్యాదు పిటిషన్ వేశారు. అయితే కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో ఆయన ఇదే అంశంపై ఢిల్లీలోని సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. తాజాగా శనివారం రోజు ఢిల్లీ సెషన్స్ కోర్టు దీనిపై వాదనలు ఆలకించింది. ఈసందర్భంగా సోనియాగాంధీ తరఫున అడ్వకేట్లు తరణ్నుమ్ చీమా, కన్నికా సింగ్, ఆకాశ్ సింగ్‌లు కోర్టుకు అఫిడవిట్‌ను సమర్పించారు. సోనియా భారత పౌరసత్వాన్ని పొందడానికి మూడేళ్లు ముందే (1980లోనే), ఓటర్ల జాబితాలో ఆమె పేరును చేర్చారనే ఆరోపణ కేవలం రాజకీయ దురుద్దేశంతో చేసిందేనని వారు స్పష్టం చేశారు. అదొక నిరాధారమైన, పనికిమాలిన, చట్టాన్ని దుర్వినియోగం చేసే అభియోగమని సోనియా తరఫు న్యాయవాదులు ఢిల్లీ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నేకు తెలిపారు. వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు. దీనిపై తదుపరి విచారణను ఫిబ్రవరి 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. 1968లో రాజీవ్ గాంధీతో



సోనియాగాంధీకి పెళ్లి జరిగింది. 1983 ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం లభించింది.

**పౌరసత్వంపై కోర్టుల విచారణ రాజ్యాంగ విరుద్ధం**

"వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను గతంలో ఢిల్లీ మెజిస్టీరియల్ కోర్టు తప్పుపట్టింది. పౌరసత్వంతో ముడిపడిన వ్యవహారాలన్నీ కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి వస్తాయని ఆ కోర్టు వ్యాఖ్యానించింది. ఓటరు జాబితాకు సంబంధించిన అంశంపై ఎన్నికల సంఘానికే ప్రత్యేక హక్కు ఉంటుంది. దీనిపై ఐపీసీ/బీఎన్ఎస్‌లోని సెక్షన్ల ముసుగులో వికాస్ త్రిపాఠి లాంటి వ్యక్తులు దాఖలు చేసే ప్రైవేటు పిటిషన్లను క్రిమినల్ కోర్టులు పర్యవేక్షించడం సరికాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 329లో ఉన్న అధికారాల వికేంద్రీకరణ సూత్రానికి ఇది పూర్తి విరుద్ధం. ఎన్నికల ప్రక్రియలోకి న్యాయస్థానాల జోక్యాన్ని ఆర్టికల్ 329 నిలువరిస్తుంది" అని సోనియాగాంధీ తరఫు న్యాయవాదులు ఢిల్లీ సెషన్స్ కోర్టులో వాదన వినిపించారు.

**పాతికేళ్ల కిందటి ఆరోపణనే వికాస్ రీసైకిల్ చేశారు"**

"ఎప్పుడో 25 ఏళ్ల క్రితం సోనియాగాంధీపై చేసిన పాత ఆరోపణ ఇది. రాజకీయ దురుద్దేశంతో దాన్నే ఇప్పుడు మళ్లీ రీసైకిల్ చేసి, వికాస్ త్రిపాఠి ఈ పిటిషన్ వేశారు. ఆరోపణను బలపర్చే ఆధారాలను కోర్టుకు వికాస్ త్రిపాఠి అందించలేకపోయారు. సోనియాగాంధీ దరఖాస్తు చేయడం వల్లే 1980లో ఆమె పేరును ఓటరు జాబితాలో చేర్చారనే ఆరోపణను వికాస్ చేశారు. కానీ 1980లో ఏ తేదీన ఓటు కోసం సోనియాగాంధీ అప్లై చేశారు ? ఆ దరఖాస్తులో ఉన్న సమాచారం ఏమిటి ? అనే వివరాలను వికాస్ చెప్పలేకపోతున్నారు. ఆ ఆధారాలతో కూడిన డాక్యుమెంట్లను వికాస్ ఇప్పటిదాకా తన ఫిర్యాదుకు జతపర్చలేదు. కనీసం ఆ ఆధారాలను పొందే ప్రయత్నం చేస్తున్నాను అని కూడా వికాస్ చెప్పడం లేదు. ఫామ్ 6తో అప్లై చేసి, 1980లో సోనియాగాంధీ ఓటుహక్కును పొందారు అనేలా తప్పుదోవ పట్టించే వాదనను వికాస్ వినిపిస్తున్నారు. దీంతో ఊహాత్మకంగా, రాజకీయ దురుద్దేశంతో, ఆధారాలు లేకుండానే ఈ ఆరోపణను వికాస్ చేశారని తేటతెల్లం అవుతోంది" అని సోనియాగాంధీ తరఫు న్యాయవాదులు ఢిల్లీ సెషన్స్ కోర్టుకు తెలిపారు.


**40 ఏళ్ల కిందటి ఆధారాలు తేవడం అసాధ్యం**

"సోనియాగాంధీకి భారత పౌరసత్వం వచ్చి దాదాపు 40 ఏళు గడిచిపోయాయి. ఇంత పెద్ద గ్యాప్ తర్వాత, 40 ఏళ్ల కిందటి ఓట్ల రికార్డును సేకరించి, ఆధారాలను సమర్పించడం అనేది ఎవరికీ సాధ్యమయ్యే విషయం కాదు. అందుకే ఇది చెల్లుబాటు కాని అభియోగం. దీన్ని కోర్టు ఉపేక్షించకూడదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 అనేది జీవిత భద్రత, వ్యక్తిగత స్వేచ్ఛ గురించి చెబుతుంది. ఈ తరహా పిటిషన్లు ఆర్టికల్ 21 స్ఫూర్తికి భంగం కలిగిస్తాయి. కాబట్టి దీన్ని కోర్టు తిరస్కరించాలి" అని న్యాయస్థానాన్ని సోనియాగాంధీ తరఫు న్యాయవాదులు కోరారు.

# 'న్యాయం కోరిన పప్పు యాదవ్ అరెస్ట్ రాజకీయ ప్రతీకారమే'

బిహార్‌లోని పట్నాలో నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న ఓ విద్యార్థిని అనుమానాస్పద మృతి వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఆ కేసులో న్యాయం కోరుతూ స్వరం వినిపించిన పూర్ణియా ఎంపీ పప్పు యాదవ్ అరెస్టు కావడం రాజకీయ ప్రతీకార చర్యేనని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన వారిని భయపెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో స్పందిస్తూ, "కుమార్తెకు న్యాయం చేయాలని గళమెత్తిన ఎంపీ పప్పు యాదవ్‌ను అరెస్ట్ చేయడం పూర్తిగా రాజకీయ కక్షసాధింపు. బాధ్యత కోరే ప్రతి స్వరాన్ని అణిచివేయాలనే ప్రయత్నం ఇది. ఇది రాజకీయ విషయం కాదు. బిహార్ కుమార్తెల గౌరవం, భద్రతకు సంబంధించిన ప్రశ్న" అని పేర్కొన్నారు. "బాధిత కుటుంబం న్యాయం కోరగానే బీజేపీ- ఎన్డీఏ ప్రభుత్వం పాత పద్ధతినే అనుసరిస్తోంది. కేసును మళ్లించటం, కుటుంబాన్ని వేధించడం, నిందితులను రక్షించడం. ఇదే వారి విధానం. ఈ ఘటన వ్యవస్థలోని లోపాలను మళ్లీ బయటపెట్టింది" అని రాహుల్ విమర్శించారు. మహిళలపై నేరాలు పెరుగుతున్నా ప్రభుత్వం కళ్లు మూసుకుని కూర్చోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకా గాంధీ కూడా ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. "నీట్ విద్యార్థినిపై అత్యాచారం, హత్య కేసు షాక్‌కు గురిచేసింది. ఎఫ్ఐఆర్ నుంచి దర్యాప్తు, చర్యల వరకు అన్నీ అనుమానాస్పదంగా మారాయి. ఎవరిని కాపాడటానికి ఇది చేస్తున్నారో చెప్పాలి" అని ప్రశ్నించారు. హత్రాస్, ఉన్నావ్, అంకిత భండారి ఘటనల మాదిరిగానే ఇక్కడ కూడా బాధితులకు న్యాయం కాకుండా నిందితుల పక్షాన ప్రభుత్వం నిలుస్తోందని ఆరోపించారు. పట్నాలోని ఓ బాలికల హాస్టల్‌లో నివసిస్తూ నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థిని గత నెలలో అపస్మారక స్థితిలో కనిపించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లి జనవరి 11న మృతి చెందింది. ఆమెపై లైంగిక దాడి జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అయితే వైద్యులు లైంగిక లేదా దాడి ఆనవాళ్లు నిర్ధరించలేదని పోలీసులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో పారదర్శకత లేదని బాధిత కుటుంబం సందేహాలు వ్యక్తం చేయడంతో బిహార్ ప్రభుత్వం సీబీఐ దర్యాప్తును సిఫారసు చేసింది. ఇదిలా ఉండగా, స్వతంత్ర ఎంపీ పప్పు యాదవ్‌ను పట్నా పోలీసులు శుక్రవారం రాత్రి అరెస్టు చేశారు.

## మలేసియా ప్రధాని అన్వర్, నేను ఎప్పటి నుంచో స్నేహితులం




మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, తాను ఎప్పటి నుంచో స్నేహితులమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆయన ప్రధాని కాకముందు నుంచే తనకు పరిచయం ఉందని అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మలేసియా చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి కమ్యూనిటీ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీం, మోదీ ఇద్దరూ ఒకే కారులో కలిసి కమ్యూనిటీ ప్రోగ్రామ్ వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, భారత సంతతి సమాజం ఉన్న రెండో అతిపెద్ద దేశం మలేసియా అన్నారు. రోటీ కనై - మలబార్ పరోటా, కొబ్బరి, సుగంధ ద్రవ్యాలు వంటి పదార్థాలు కొచ్చిలో ఉన్నా, కౌలాలంపూర్‌లో ఉన్నా వీటి రుచులు ఇరు దేశాల ప్రజలకు సుపరిచితమే అన్నారు. మలేషియా ప్రధాని మంచి సింగర్ అని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇటీవల ఆయన పాడిన ఒక భారతీయ పాట వీడియో వైరల్ అయిందని గుర్తు చేశారు. 2026లో తన తొలి విదేశీ పర్యటన ఇదేనని ఆయన గుర్తు చేశారు. అందరూ సంక్రాంతి పండుగ చేసుకుని ఉంటారని స్థానిక దక్షిణ భారత సంతతి ప్రజలను ఉద్దేశించి అన్నారు. తమిళ సంతతికి చెందిన వారు ఇక్కడ దశాబ్దాలుగా ఉంటున్నారని, వివిధ రంగాల్లో వారు సేవ చేస్తున్నారని కితాబిచ్చారు. భారతదేశ ప్రస్తుత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు ఎస్ జైశంకర్, నిర్మలా సీతారామన్, ఎల్ మురుగన్ తమిళనాడుకు చెందినవారేనని తెలిపారు.

## 'రైతే ఎప్పటికీ రారాజు'



**న్యూఢిల్లీ:** భారత్-అమెరికా మధ్య కుదిరిన తాజా మధ్యంతర వాణిజ్య ఒప్పందం మన దేశీయ వ్యవసాయ రంగానికి ఒక గొప్ప ఊరటను అందించింది. ఈ ఒప్పందంలో అమెరికా.. భారతీయ ఉత్పత్తులపై విధిస్తున్న దిగుమతి సుంకాలను గతంలో ఉన్న 50 శాతం నుండి ఏకంగా 18 శాతానికి తగ్గించింది. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్లో భారతీయ వస్తువుల ధరలు తగ్గి, మన ఎగుమతిదారులకు భారీగా ఆర్డర్లు వచ్చే అవకాశం ఏర్పడింది. ఈ భారీ రాయితీలను పొందుతూనే, భారతదేశం అత్యంత కీలకమైన వ్యవసాయ రంగం దెబ్బతినకుండా జాగ్రత్తపడింది. అమెరికా నుంచి ఒత్తిడి ఉన్నప్పటికీ భారత్ తన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాల్లో ఎటువంటి దిగుమతి రాయితీలను ప్రకటించలేదు. ముఖ్యంగా వరి, గోధుమలు, పాలు, పౌల్ట్రీ, ఇథనాల్ తదితర ఉత్పత్తులపై పన్నులను తగ్గించకుండా రక్షణ కల్పించింది. అమెరికాలో వ్యవసాయం భారీ సబ్సిడీలతో నడుస్తుండటంతో, అక్కడి నుండి తక్కువ ధరకే ఉత్పత్తులు భారత్‌కు వస్తే.. మన చిన్న , ఉపాంత రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ ముప్పును ముందుగానే గుర్తించిన కేంద్రం సుమారు 70 కోట్ల మందికి ఆధారమైన వ్యవసాయ రంగాన్ని విదేశీ కార్పొరేట్ దిగ్గజాల నుండి కాపాడగలిగింది. భారతదేశం ప్రస్తుతం 51 బిలియన్ డాలర్ల(4.62 లక్షల కోట్లు) విలువైన వ్యవసాయ ఎగుమతులను కలిగివుంది. ఈ కొత్త ఒప్పందంతో రానున్న నాలుగేళ్లలో ఈ ఎగుమతులను 100 బిలియన్ డాలర్లకు చేర్చాలనేది ప్రభుత్వ లక్ష్యం. భారతదేశంలోని సుగంధ ద్రవ్యాలు, బియ్యం, టీ, కాఫీ, పండ్లు ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందేందుకు ఈ టారిఫ్ తగ్గింపు రైతులకు ఒక వరంగా మారనుంది. దేశంలోని రైతుల జీవనోపాధికి ఎటువంటి ముప్పు కలుగకుండా.. అమెరికాతో ఈ ఒప్పందాన్ని కుదరుర్చుకోవడం భారత్ సాధించిన చారిత్రక విజయమని విశ్లేషకులు అంటున్నారు.

## రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా గడువు



దాదాపు నాలుగు సంవత్సరాలుగా జరుగుతోన్న యుద్ధం ముగింపునకు ఒప్పందం కుదుర్చుకోవడానికి ఉక్రెయిన్, రష్యా దేశాలకు జూన్ నెలాఖరు వరకు అమెరికా గడువు ఇచ్చిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. అమెరికా విధించిన గడువులోగా లక్ష్యం నెరవేరకపోతే దానిని సాధించేందుకు ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. "ఈ వేసవి ప్రారంభం నాటికి యుద్ధాన్ని ముగించాలని అమెరికన్లు సూచించారు. జూన్ నాటికి అన్ని వ్యవహారాలను కొలిక్కి తీసుకురావాలని చెప్పారు. యుద్ధానికి తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కచ్చితమైన షెడ్యూల్ కావాలని అమెరికన్లు అడిగారు. దీని ప్రకారం వారు ఇరు దేశాలపై ఒత్తిడి తీసుకు వచ్చే అవకాశం ఉంది" అని జెలెన్‌స్కీ కీలక ప్రకటన చేశారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య దాదాపు నాలుగేళ్లుగా యుద్ధం జరుగుతోంది. యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. రష్యా, ఉక్రెయిన్ దేశాల ప్రతినిధులు ఇప్పటికే రెండుసార్లు చర్చలు జరిపారు. అబుదాబీ వేదికగా జరిగిన రెండో విడత చర్చల్లో అమెరికా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. మూడో విడత చర్చలు అమెరికాలో నిర్వహించేందుకు ట్రంప్ ప్రభుత్వం ముందుకు వచ్చింది.

## సిద్ధి వినాయకుడి దర్శనంలో టీమిండియా

**ముంబై :** ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను నిలబెట్టుకునేందుకు సిద్ధమవుతున్న టీమిండియా, శుభారంభం కోసం దైవాన్ని ప్రార్థించింది. భారత క్రికెటర్లు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, మరికొందరు సహాయక సిబ్బందితో కలిసి ముంబైలోని ప్రఖ్యాత శ్రీ సిద్ధివినాయక గణపతి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.టోర్నమెంట్‌లో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ వారు గణనాథుడి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ రోజు యూఎస్ఏతో జరగనున్న తమ తొలి మ్యాచ్‌కు ముందు వారు ఈ ఆలయ దర్శనం చేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. పెద్ద టోర్నీలకు ముందు దైవ దర్శనం చేసుకోవడం భారత క్రికెటర్లకు ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం.టీమిండియా స్పిన్ దళంలో కీలకమైన కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కీలకమైన మ్యాచ్‌లకు ముందు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత కోసం వారు దైవాన్ని ఆశ్రయించారు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు, ఈ ప్రార్థనలు తమకు సానుకూల ఫలితాలు ఇస్తాయని ఆశిస్తోంది. టైటిల్ నిలబెట్టుకునే ప్రయాణంలో యూఎస్ఏపై విజయంతో శుభారంభం చేయాలని పట్టుదలగా ఉంది.

ధర్మఘంట

# రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పడకండి

-మొదటిపేజీ తరువాయి

గడగడలాడించి, మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్ అని, ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి ఆయనేనని కొనియాడారు. కేసీఆర్ గారు ఎప్పుడూ బిరుదుల కోసం, సన్మానాల కోసం పాకులాడలేదని, తెలంగాణ ప్రజల శ్రేయస్సు మరియు సంక్షేమమే ఆయనకు నిజమైన సత్కారమని కేటీఆర్ స్పష్టం చేశారు. నేడు అధికార గర్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ గారి వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద జరుగుతున్న దాడి కాదని, తెలంగాణ ఉద్యమ చరిత్ర మీద జరుగుతున్న దాడి అని ఆయన అభివర్ణించారు.

రేవంత్ రెడ్డి పన్నుతున్న 'తిట్ల ట్రాప్'లో పార్టీ శ్రేణులు ఎవరూ పడకూడదని ఆయన హెచ్చరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది.. వార్డుల్లోని మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ మరియు ఇంటింటికీ అందాల్సిన పథకాల మీదనే కానీ, రేవంత్ రెడ్డి తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు.

ప్రజల కన్నీటిని తుడిచే దిశగా మన పోరాటం సాగాలని, అబద్ధపు ఆరు గ్యారంటీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎరువుల కోసం క్యూ లైన్లలో రైతులు పడుతున్న పాట్లు, రైతు భరోసా అందక ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల కోరల్లో చిక్కుకున్న అన్నదాతల కష్టాల గురించి గొంతెత్తాలని సూచించారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక చదువులు ఆగిపోతున్న బిడ్డల వేదనకు, గురుకులాల్లో విషాహారం తిని అల్లాడి పోతున్న పసి ప్రాణాలకు రేవంత్ రెడ్డే బాధ్యత వహించాలని, ఆయనను గల్లా పట్టి అడగాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న వృద్ధులు, డీఏలు మరియు పీఆర్సీ లేక నలిగిపోతున్న ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన నిలబడాలని కేటీఆర్ కోరారు. సింగరేణి బొగ్గు స్కామ్, విద్యుత్ కుంభకోణాల వెనుక ఉన్న అసలు దొంగలెవరో ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని, మన నీటి వాటాను పక్క రాష్ట్రాలకు ధారాదత్తం చేస్తున్న రేవంత్ రెడ్డి 'కోవర్టు' ద్రోహాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

ప్రజల తీర్పే కేసీఆర్ గారికి ఇచ్చే అసలైన గౌరవమని, పదేళ్ల ఉజ్వల ప్రగతి తర్వాత ఈ రెండేళ్లలో తెలంగాణ



అనుభవిస్తున్న ఈ దుర్గతికి కారణాలను ప్రజల ముందుకు బలంగా తీసుకెళ్లాలని ఆయన కోరారు.


చివరగా, తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఒక ధ్రువతార అని, ఆయన కీర్తి నిరంతరం వెలుగులీనుతూనే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు ఇది ఒక గ్రహణ కాలమని, రేవంత్ అనే రాహువు నుండి రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి బిడ్డపై ఉందని గుర్తుచేశారు.రేవంత్ రెడ్డి అసమర్థ పాలనపై మున్సిపల్ ఎన్నికల్లో ప్రశ్నలను పిడుగుల్లా కురిపించాలని, ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

**కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు..**

కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్.. స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మోసాలను ఎండగట్టారు.న్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని.. వాటిలో ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం లేదు.. స్కూటీలు లేవు.. ఆరు గ్యారెంటీలు లేవని విమర్శించారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్ చెప్పిన నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వస్తుందా అని ప్రశ్నించారు. ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదు అని అన్నారు. మోదీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలని ఆరోపించారు. రేవంత్, ప్రధాని మోదీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి ఏనాటికైనా బీజేపీ మనిషే, ఆయన కప్పుకున్న ముసుగు తొలగించి చూడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలను కోరారు. రేవంత్ ఏనాటికీ కాంగ్రెస్ మనిషి కాలేడని, ఆయన ముందు నుంచి బీజేపీ మనిషి అని, రేవంత్ ముమ్మాటికి బడే భాయ్ తమ్ముడు అని కేటీఆర్ అన్నారు. అందుకే రాష్ట్రంలోని మైనారిటీలు, మత రాజకీయాలను వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ రేవంత్ రెడ్డి కప్పుకున్న బీజేపీ ముసుగును తొలగించి చూడాలని, ఆయన లోపల ఉన్న బీజేపీ నాయకుడిని గుర్తించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నాం కాబట్టి మున్సిపల్ ఎన్నికల్లో మాకు ఓటు వేయాలని కాంగ్రెస్ చెప్తున్న వాదన అర్థరహితమన్నారు. అధికారంలో ఉండి గత రెండు సంవత్సరాల్లో ఏం చేశారో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలన్నారు. ఒకవేళ రానున్న రెండు సంవత్సరాల పాటు అధికారంలో ఉంటే.. ఆ తరువాత మా ప్రభుత్వం వస్తుందని, అప్పుడు ఖచ్చితంగా పట్టణాలను కాంగ్రెస్ కంటే గొప్పగా గతంలో మాదిరి అభివృద్ధి చేస్తామని కేటీఆర్ అన్నారు. మైనారిటీలకు, బీసీలకు భారీ ఎత్తున బడ్జెట్ ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలైతే కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలు పొందిన వాళ్లు మాత్రమే ఆ పార్టీకి ఓటు వేయాలని, మిగిలిన వాళ్లు ఆ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రూ. 4000 పెన్షన్, రూ. 2500 రూపాయలు మహిళలకు, మరోవైపు విద్యా భరోసా కార్డు గానీ, రైతు భరోసా గానీ, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం వచ్చిన వాళ్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. కానీ ఇవేవీ ఇవ్వకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పోయారో బాన్సువాడ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# సిట్ దారెటు... దొరకని సాక్ష్యాలు

**హైదరాబాద్ :** ప్రస్తుతం రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్‌పై జరుగుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ.. ఓ పొలిటికల్ డ్రామానేనా!? అంటే, అవుననే రాజకీయ విశ్లేషకు లు, సాంకేతిక రంగ, న్యాయ నిపుణుల నుంచి సమాధానం వస్తోంది. అంతిమంగా ఇదంతా ఒక పొలిటికల్ డ్రామా లాగా మిగిలిపోతుందని రాజకీయ విశ్లేషకులు కుండబ ద్దలు కొట్టినట్టుగా చెబుతుండటంతో.. సిట్ విచారణ కూడా పొలిట ికల్ డ్రామాగా మారబోతుందా అనే అనుమానాలు బలపడు తున్నాయి. అనుమానమేలేదు, జరిగేది ఇంతే అని ఆయా రంగాల నిపుణులు, రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా.. ప్రత్యర్థులు, ప్రతిపక్షాలు, ప్రధాన నేతలు.. ఇలా అనేక మందికి సంబంధించిన ఫోన్లను ట్యా పింగ్ చేయడం ద్వారా ముందుగానే వారి ఆలోచనలను తెలుసుకుంటాయి. తద్వారా వారికి అడ్డుకట్ట వేసేందుకు వీలుగా వ్యూహా లు పన్ని.. ప్రతిపక్ష నేతలు, కీలక ప్రజాప్రతి నిధులు, ప్రత్యర్థులకు చెక్ పెట్టడానికి 'నిఘా' వ్యవస్థలను వాడుకుంటున్నాయనే విమర్శ లు ఉన్నాయి.అయితే ఇది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వానికే పరిమితం కాదు.. అనేక రాష్ట్రాల్లో, ఆఖరికి కేంద్రంలోనూ ఇలాగే నిఘా పెట్టే అవకాశాలు కూడా ఉంటాయని నిపుణులు చెబుతుండటం గమనార్హం. అం టే ఇక్కడా, అక్కడా అనే తేడా లేకుండా ప్ర భుత్వాలు ఇలాంటి వ్యవహారాలను గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తుంటాయని స్పష్టమవుతున్నదిఇలాంటి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలను నడిపించడానికి అత్యంత అధునాతన సాంకేతికత, పరికరాలు కావాల్సి ఉంటుంది. తా జా సంఘటనలో 'పెగాసస్' సాంకేతికతను వాడినట్టుగా చెప్పుకుంటున్నారు. ఇలాంటి సాంకేతికత, పరికరాలు ఇజ్రాయెల్‌లో లభిస్తుంటాయి. అయితే, ఇలాంటి పరికరాలను ఏ ప్రభుత్వం కూడా అధికారికంగా తెప్పించుకోజాలదని నిపుణులు అంటున్నారు.ట్యాపింగ్‌కు ఉపయోగించే పరికరాలను ఇతర పేర్లతో తెప్పించుకుని, కస్టమ్స్ చెల్లించి మరీ ఉపయోగిస్తారని తెలుస్తుంది. అంటే.. ఎక్కడా కూడా ఈ పరికరాలకు సంబంధించిన అధికారిక రికార్డులు ఉండవనే నిఘా వర్గాల నిపుణులు చెబుతున్నారు. ఇంత చేస్తున్నా.. ఏ ప్రభుత్వం కూడా బహిరంగంగా తాము ఇలా నిఘా పెట్టామనే విష యాన్ని చెప్పుకోలేవుఇలా అత్యాధునిక సాంకేతికతో కూడిన



పరికరాల ఉపయోగించి.. ఎవరికి సంబంధించిన సమాచారం కావాలనేది పైస్థాయిలో ఉండేవారు ఆదేశిస్తారు. కిందివారు దానిని పాటించి సమాచారాన్ని సేకరిస్తారు. ఇలా సేకరించిన సమాచారాన్ని కూడా అధికారిక పత్రాల్లో కాకుండా.. సాధారణ కాగితాలపై, చిన్న స్లిప్‌లపై పంపిస్తారు. ఇలా వచ్చిన సమాచారం చూసుకున్న తరువాత.. సదరు పైస్థాయి నేతలు, అధికారులు ఆ కాగితాన్ని లేదా.. సమాచారం వచ్చిన దానిని కాల్చిపారే స్తారని నిఘా వర్గాల్లో పనిచేసే నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల అటు ఎవరు ఆదేశించారనేది తెలియదు.. ఆ సమాచారం ఏమిటనేది కూడా మిగలదు. దీనితో ఇదంతా కేవలం డ్రామాగా మిగులుతుందని నిఘా వర్గాల నిపుణులు విశ్లేషి స్తున్నారు. ఇప్పుడు జరుగుతున్న సిట్ విచారణలో కూడా ఏ సమాచారం.. ఎవరి గురిం చి.. ఎప్పుడు కావాలని ఎవరు ఆదేశించారనేది తెలియదు. సీఎం నుంచి కిందిస్థాయి పోలీసు కానిస్టేబుల్ వరకు దీనిని ఎవరూ నిర్ధారించలేదు. అలాగే వచ్చిన సమాచారం ఏమిటనేది ఎక్కడా రికార్డులు ఉండవు. ఫైళ్లు అసలే ఉండవు. అంటే అది నిజమని చెప్పే ఒక్క సాక్ష్యం కూడా లేదనే చెప్పవచ్చు. కేసు ఇక కోర్టులో ఏం నిలుస్తుంది.? అని విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.వాస్తవానికి ప్రభుత్వం గతంలో జరిగిన సంఘటనలకు, ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ వేసి విచారణ చేయిస్తోంది. ఇప్పుడు విచారణలో ఏం తేలినా.. అప్పట్లో ప్రతిపక్ష నేతలు, ముఖ్యమైన ప్రజాప్రతిని ధులు, ప్రత్యర్థులు ఏం చేశారనే సమాచారం కూడా ఇప్పుడు విచారణ ఎదుర్కొం టున్న వారికి తెలిసి ఉంటుందని.. అయితే బయటపెట్టలేని పరిస్థితుల్లో ఉండటంతో వాటికీ విలువ ఉండదని విశ్లేషకులు అంటున్నారు. ఇప్పుడు విచారణ చేయిస్తున్న ప్రభుత్వానికి కూడా సమాచారం తెలిసినా.. ఏం చేయలేని పరిస్థితే ఉంటుందని.. వారంటున్నారు. ఇలా రెండు పక్షాలు కూడా కేవలం రాజకీయ డ్రామాను రసవత్తరంగా నడిపించడానికే విమర్శలు, ప్రతివిమర్శలు చేస్తుంటారని వారంటున్నారు. వాస్తవానికి తాజాగా బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావు ఒకానొక సందర్భంలో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ అనేది ఉత్తిదేనని.. ఇప్పటి వరకు ఎందుకు ఒక్కరిని కూడా ఈ కేసులో అరెస్టు చేయలేదని విమర్శించడం గమనార్హం. అయితే విచారణలే తప్పితే.. అరెస్టులు ఉంటాయనే సూచనలు కూడా కనపడటం లేదు. అంటే ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలు నిజమనే అనుమానాలు బలపడుతున్నాయి.

## నగరపాలక సంస్థలుగా మల్కాజిగిరి, సైబరాబాద్

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసి జీహెచ్‌ఎంసీని ఏర్పాటు చేసినప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మొట్టమొదటి కమిషనర్, స్పెషల్ ఆఫీసర్‌గా సి.వి.ఎస్.కె.శర్మ నియామకం అయ్యారు. ఆయన 2007 ఏప్రిల్ 16వ తేదీ నుంచి 2008 సెప్టెంబరు 4వ తేదీ వరకు పని చేశారు.

**జనాభా 1.34 కోట్లు**

పాత జీహెచ్‌ఎంసీలో రమారమి కోటి మంది జనాభా ఉండేది. ప్రస్తుత జీహెచ్‌ఎంసీ పరిధిలో 1.34కోట్ల మంది జనాభా ఉంది. అప్పుడు 150 డివిజన్లు ఉండగా డివిజన్ల పునర్విభజనలో భాగంగా అవి 253కు పెరిగాయి. పాత నగరంలో జనాభా అధికంగా ఉన్నందువల్ల డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయినట్లుగా అధికారులు వివరిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో విలీనమైన 27 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో జనాభా అంతంతమాత్రమే. పాత గ్రేటర్ హైదరాబాద్‌తో పోలిస్తే ఆయా స్థానిక సంస్థలు రెట్టింపు విస్తీర్ణంలో ఉన్నాయి. జనాభా మాత్రం 30లక్షలే. వాటి పరిధిలో 47 డివిజన్లు ఏర్పాటయ్యాయి. గతేడాది డిసెంబరు 3వ తేదీన జీహెచ్‌ఎంసీ 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 డివిజన్లతో అతిపెద్ద నగరపాలక సంస్థగా ఆవిర్భవించింది. ప్రస్తుత జీహెచ్‌ఎంసీని 70లక్షల జనాభాతో కూడిన 6 జోన్లకు పరిమితం చేసి సగటున 35 లక్షల జనాభా ఉండేవిధంగా మల్కాజిగిరి, సైబరాబాద్ కార్పొరేషన్లను 3 జోన్ల చొప్పున ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.

**జీహెచ్‌ఎంసీ కార్పొరేషన్**

శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, ఖైరతాబాద్, గోల్కొండ, సికింద్రాబాద్

మల్కాజిగిరి కార్పొరేషన్ (ఎంఎంసీ) : మల్కాజిగిరి, ఎల్బీనగర్, ఉప్పల్

సైబరాబాద్ కార్పొరేషన్ (సీఎంసీ) : కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్

హైదరాబాద్ నగర అభివృద్ధే లక్ష్యంగా : రాజధాని హైదరాబాద్ నగర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిన విషయం విదితమే. దీనిలో భాగంగానే బాహ్యవలయ రహదారి(ఓఆర్ఆర్) పరిధిలో ఉన్న 27 పురపాలికలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసింది. దాంతో ఓ దశలో జీహెచ్‌ఎంసీ దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ కానుందనే ప్రచారం జరిగింది. కానీ, పరిపాలనా సౌలభ్యం కోసం దీన్ని మూడు కార్పొరేషన్లుగా విభజించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పరిపాలన సజావుగా సాగేందుకు హైదరాబాద్ పరిధిలో పోలీసు, పురపాలక శాఖల సరిహద్దులు ఒకేవిధంగా ఉండేలా చూడాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఇటీవలే రాజధాని పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లను పునర్ వ్యవస్థీకరించింది. హైదరాబాద్ పరిధిని పెంచడంతో పాటు రాచకొండను మల్కాజిగిరిగా మార్చనున్నట్లుగా సమాచారం.

## క్యాష్ పట్టు... ఓటు పట్టు

-మొదటిపేజీ తరువాయి

బయటపడుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో మొత్తం 20 వార్డులుంటాయి. ఈ మున్సిపాలిటీలో మూడు చోట్ల పోటీ రసవత్తరంగా సాగుతుంది. ఇక్కడ అభ్యర్థులు ఖర్చుకు ఏమాత్రం వెనుకాడటం లేదు. ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఓ వార్డులో కండువా కప్పుకొని యువకులు ప్రచారం చేస్తే ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పును స్పాట్ పేమెంట్ ఇస్తున్నాడు ఓ ప్రధాన పార్టీ అభ్యర్థి. ప్రత్యర్థి కూడా ఏమాత్రం వెనక్కి తగ్గటం లేదు. అంతే పెద్దమొత్తంలో నగదు ఇస్తానని ఆశచూపుతున్నాడు. దీంతో ఉదయం ఒక పార్టీలో ఉంటే.. సాయంత్రానికి మరోక పార్టీలో చేరిపోతున్నారు సదరు యువకులు. అటు ఇటు పార్టీలు మారుతున్నారు. మరో రెండు వార్డుల్లోనూ పార్టీ కండువాలను కప్పుకొంటే రూ.10వేల వరకు ఇస్తున్నారు. భలే మంచి బేరం దొరికిందంటూ యువకులు సొమ్ము చేసుకుంటున్నారు.

ఇక మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో శ్రీమంతులు పోటీలో నిలిచారు. స్థిరాస్తి, మైనింగ్, కాంట్రాక్టర్లు, మద్యం వ్యాపారాల్లో ఉన్నవారు పోటీకి సై అంటున్నారు. గతంలో ప్రజా జీవితంలో ఉన్నవారు, రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్న ఫ్యామిలీల నుంచే పోటీ చేసేవారు. ప్రస్తుతం రూటు మారింది. ఎన్నికలంటే ఖర్చుతో కూడిన వ్యవహారం. దీంతో బాగా డబ్బున్న వారు ఎన్నికల్లో పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. దీంతో సమాజం పట్ల అవగాహన, సేవాభావం కలిగిన వారు డబ్బులేనిదే రాజకీయం చేయలేమని పోటీకి వెనకడుగు వేస్తున్నారు. ఈ డబ్బు రాజకీయాలు మన వల్ల కాదని ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నారు.రాష్ట్రంలో ఫిబ్రవరి 11న ఎన్నికలు జరగనుండగా.. ఫిబ్రవరి 13న కౌంటింగ్ జరగనుంది. ఫిబ్రవరి 16న మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వైస్‌పర్సన్లు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో 2,996 వార్డులకు 12,944 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

## బీజేపీతో బీఆర్ఎస్ కలిసిపోయింది

-మొదటిపేజీ తరువాయి

ప్రణాళికలు పూర్తి చేస్తామని, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యిందని, కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి ప్రజాధనం వృథా చేశారని, గోదావరి జలాల ముసుగులో వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని విమర్శించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవేళ్లను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. "తెలంగాణ ఉద్యమనాయకుడని చెప్పుకునే కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారు. కేసీఆర్ మనోడు కాదు. పరాయి వాడు. పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారు. రోజమ్మ చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు ప్రణాళికలు పూర్తి చేస్తాం. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యింది. కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్లను సస్యశ్యామలం చేస్తాం."– రేవంత్ రెడ్డి, సీఎం

**మోదీని చూసి ఓటేస్తే?**

అప్పులున్నా ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నామని, రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, బీజేపీ ప్రయత్నించలేదని, ప్రధాని మోదీని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని, పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలని ఎద్దేవా చేశారు. మోదీని చూసి ఓటేస్తే, గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేము కదా అని ప్రశ్నించారు.

**ఆ 2 పార్టీల మధ్య చీకటి ఒప్పందం**

బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారని, కాంగ్రెస్‌తో పోరాడటం మా వల్ల కాదని, బీజేపీతో బీఆర్ఎస్ కలిసిపోయిందని, కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్ నేతలు అడగకుండానే ఓటేసేవారని అన్నారు. సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, బీజేపీ నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదని హితవు పలికారు.

**కృష్ణానదిలో తేలేవాళ్లు**

కేసీఆర్ దళితులను మోసం చేస్తే దళితుడైన గడ్డం ప్రసాద్ ప్రస్తుతం స్పీకర్‌గా ఉన్నారని, దళిత వ్యక్తిని సీఎం చేస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారని సీఎం తెలిపారు. తాండూర్‌కు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఇస్తామని, పరిగి, వికారాబాద్ మున్సిపాల్టీలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. మూసీని ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. మూసీ సమీపంలోని ఇళ్లలో బీజేపీ నేతలు ఒకరోజు నిద్రపోయారని, వరదలు వచ్చినప్పుడు మూసీ సమీపంలోని ఇళ్లకు వెళ్లాలని బీజేపీ నేతలను కోరానని, వరదలు వచ్చినప్పుడు బీజేపీ నేతలు వెళ్లి ఉంటే మూసీలో కొట్టుకుపోయి కృష్ణానదిలో తేలేవాళ్లని అన్నారు. 70 వేల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపట్టి నిరుద్యోగ సమస్యను తొలగించామని పేర్కొన్నారు.

**ఎవరెవరు అడ్డొస్తారో చూద్దాం**

కేసీఆర్, అతని బంధువులందరికీ పదవులు ఉండాలి కాని నిరుద్యోగ పిల్లలకు ఉద్యోగాలు వద్దా అని ప్రశ్నించారు. రాసిపెట్టుకో కేసీఆర్, కిషన్‌రావు ఇంకోసారి కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని, ఇప్పటి నుంచి 8 ఏళ్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, కాంగ్రెస్ హయాంలో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఏం కుట్రలు చేస్తారో చేయండని, ఎవరెవరు అడ్డొస్తారో చూద్దామని అన్నారు.

# ఖర్జూరం, పాలు 15రోజులు తాగండి చాలు.. ఈ సమస్యలకి దూరంగా ఉండండి!



మీరు ఆరోగ్యకరమైన శరీరాన్ని కాపాడుకోవాలనుకుంటే, సాదా పాలకు బదులుగా ఖర్జూరంతో మరిగించిన పాలు తాగడం అలవాటుగా చేసుకోండి.. ఖర్జూరం పాలు రుచికరమైనవి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా అద్భుతమైనవి. ఎందుకంటే రెండూ పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. కలిపి తీసుకుంటే వాటి ప్రయోజనాలు రెట్టింపు అవుతాయి. ఖర్జూరంలో ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. మరోవైపు, పాలలో ప్రోటీన్, కాల్షియం, విటమిన్ డి, బి12 ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మీరు ఆరోగ్యకరమైన శరీరాన్ని కాపాడుకోవాలనుకుంటే, సాదా పాలకు బదులుగా ఖర్జూరంతో మరిగించిన పాలు తాగడం అలవాటుగా చేసుకోండి.. ఖర్జూరం పాలు రుచికరమైనవి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా అద్భుతమైనవి. ఎందుకంటే రెండూ పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. కలిపి తీసుకుంటే వాటి ప్రయోజనాలు రెట్టింపు అవుతాయి. ఖర్జూరం పాలు ఎలా తయారు చేయాలి?..ఉపయోగాలేంటో పూర్తి వివరాల్లోకి వెళితే? పాలల్లో ఖర్జూరం కలిపి తీసుకుంటే ఆరోగ్యానికి ఎన్నో లాభాలు ఉన్నాయంటున్నారు పోషకాహార నిపుణులు. ఇవి మీకు తక్షణ శక్తిని అందిస్తుంది. వీటిలోని సహజమైన షుగర్ ఇన్?స్టాంట్ ఎనర్జీని ఇస్తాయి. ఎముకల బలానికి మంచిది. వీటిలో మినరల్స్, పొటాషియం, కాపర్, మెగ్నీషియం ఎముకల బలానికి మేలు చేస్తాయి. జీర్ణ సమస్యలు దూరమవుతాయి. మలబద్ధకం తగ్గుతుంది. గట్ హెల్త్? మెరుగవుతుంది. బీపీని కంట్రోల్?లో ఉంచడంలో హెల్ప్ చేస్తుంది. కాబట్టి రక్తపోటుతో ఇబ్బంది పడేవారు హాయిగా తీసుకోవచ్చు. బీపీని కంట్రోల్?లో ఉంచడంలో హెల్ప్ చేస్తుంది. కాబట్టి రక్తపోటుతో ఇబ్బంది పడేవారు హాయిగా తీసుకోవచ్చు. బరువు పెరగడంలో హెల్ప్ చేస్తుంది. రెండిటిలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. ఆరోగ్యకరంగా బరువు పెరుగుతారు. దీనికోసం ముందుగా 1 గ్లాసు పాలు తీసుకోండి. 3 నుంచి 5వరకు ఖర్జూరాలను సగానికి కోసి విత్తనాలను తొలగించండి. పాలలో ఖర్జూరాలు వేసి కొన్ని నిమిషాలు మరిగించాలి. గోరువెచ్చగా ఉండగానే తాగేయాలి. మీరు దానిని రాత్రంతా అలాగే ఉంచి ఉదయం ఖాళీ కడుపుతో కూడా తీసుకోవచ్చు. ఖర్జూరం పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు: బలహీనతను అధిగమించడానికి, శక్తిని తిరిగి పొందడానికి మీరు ఖర్జూర పాలను తీసుకోవచ్చు. ఖర్జూరంలోని సహజ చక్కెర అలసటను తగ్గిస్తుంది. అయితే పాలు దీర్ఘకాలిక శక్తిని అందిస్తాయి.ఖర్జూరాలు ఇనుముకు మంచి మూలం. రక్తహీనతతో బాధపడేవారు పాలలో మరిగించిన ఖర్జూరాన్ని త్రాగాలి. ఇది హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడానికి సహాయపడుతుంది.

# ఉప్పు, జామకాయ కలిపి తింటున్నారా?



జామ మీ రోగనిరోధక శక్తిని పెంచడం నుండి జీర్ణక్రియను మెరుగుపరచడం, మీ చర్మాన్ని మెరిసేలా చేయడం వరకు అనేక విధాలుగా మేలు చేస్తుంది. జామకాయలో ఆపిల్ కంటే 10 రెట్లు ఎక్కువ ప్రోటీన్, మూడు నారింజల కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. చాలా మంది ఆరోగ్యకరమైన జామకాయలను ఉప్పుతో తింటారు. విటమిన్ సి, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉన్న జామకాయ ప్రయోజనాలు దాని రుచిని మించి ఉంటాయి. దాని తీపి, ఉప్పగా ఉండే రుచితో జామ మీ రోగనిరోధక శక్తిని పెంచడం నుండి జీర్ణక్రియను మెరుగుపరచడం, మీ చర్మాన్ని మెరిసేలా చేయడం వరకు అనేక విధాలుగా మేలు చేస్తుంది. జామకాయలో ఆపిల్ కంటే 10 రెట్లు ఎక్కువ ప్రోటీన్, మూడు నారింజల కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. చాలా మంది ఆరోగ్యకరమైన జామకాయలను ఉప్పుతో తింటారు. ఇలా తినటం సరైనదేనా..? జామకాయను ఉప్పుతో ముఖ్యంగా నల్ల ఉప్పు, లేదా రాతి ఉప్పుతో కలిపి తినడం వల్ల దాని ప్రయోజనాలు పెరుగుతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అదనపు విటమిన్ సిని అందిస్తుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. ఉప్పు జామ రుచిని పెంచడమే కాకుండా ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేస్తుంది. అయితే, మీకు అధిక రక్తపోటు ఉంటే, తక్కువ ఉప్పును వాడండి. జామకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది నల్ల ఉప్పుతో కలిపితే మలబద్ధకం, ఆమ్లత్వం, ఉబ్బరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. కాబట్టి, కడుపు సమస్యలను తగ్గించడానికి, మీరు ఖచ్చితంగా జామకాయను నల్ల ఉప్పుతో తినాలి. జామపండ్లలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఉప్పు ద్రవ సమతుల్యతకు కూడా సహాయపడుతుంది. ఇది రోగనిరోధక శక్తికి గొప్ప కలయికగా మారుతుంది. జామపండ్లలోని యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ (ఒఆఒ), రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. ఉప్పు ఎలక్ట్రోలైట్ సమతుల్యతకు సహాయపడుతుంది. జామపండ్లలోని ఫైబర్, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. జామపండ్లకు ఉప్పు వేసుకోవడం వల్ల అదనపు రుచితో పాటు అనే ప్రయోజనాలను పొందవచ్చు. ఉప్పు జామ రుచిని పెంచుతుంది. జామలోని ఫైబర్ మీకు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది బరువు నియంత్రణకు సహాయపడుతుంది.

# రోజుకు ఒకటి రెండు తింటే గుండెపోటుకు చెక్.!



ఇందులో పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, అలాగే వివిధ రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అయితే చాలా గింజలు సంతృప్త కొవ్వులను కలిగి ఉంటాయి. అందుకే వాల్‌నట్స్‌ను ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. వాల్‌నట్స్ తినడం వల్ల చాలా అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి.. వాల్‌నట్స్ అన్ని డ్రై ఫ్రూట్స్‌లో అత్యంత శక్తివంతమైనవిగా చెబుతుంటారు. వాల్‌నట్స్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండెపోటు, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించవచ్చని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. అందువల్ల శరీరాన్ని ఆరోగ్యంగా, బలంగా ఉంచడానికి డ్రై ఫ్రూట్స్‌ను ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు వైద్య నిపుణులు. వాల్‌నట్స్ ఆరోగ్యంపై ప్రభావం చాలా శక్తివంతమైనది. ప్రతి డ్రై ఫ్రూట్ దాని ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, వాల్‌నట్స్ వాటిలో అత్యంత శక్తివంతమైనవి. అలాగే ఆరోగ్యకరమైనవి. వాల్‌నట్స్‌లో పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, అలాగే వివిధ రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అయితే చాలా గింజలు సంతృప్త కొవ్వులను కలిగి ఉంటాయి. అందుకే వాల్‌నట్స్‌ను ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. వాల్‌నట్స్ తినడం వల్ల చాలా అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. మెదడు: వాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెదడు కణాల పెరుగుదలకు, న్యూరాన్‌ల మధ్య మెరుగైన జరిగే ప్రక్రియకు సహాయపడతాయి. వాల్‌నట్స్‌ను క్రమం తప్పకుండా తినడం వల్ల జ్ఞాపకశక్తితో పాటు ఆలోచన మెరుగుపడుతుంది.ఒత్తిడిని తగ్గిస్తుంది: ఒత్తిడితో బాధపడేవారికి వాల్‌నట్స్ తినడం చాలా ప్రయోజనకరం. వాల్‌నట్స్‌లో ట్రిప్టోఫాన్ అనే రసాయనం ఉంటుంది. ఇది స్థిరమైన మానసిక స్థితిని కాపాడుకోవడానికి సహాయపడే సెరోటోనిన్ అనే హార్మోన్‌ను పెంచే అమైనో ఆమ్లం. దీని ప్రకారం.. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినడం వల్ల ఒత్తిడి, ఆందోళన, నిద్ర సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. గుండెకు మంచిది: వాల్‌నట్స్ తినడం గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. వాల్‌నట్స్‌లో పాలీఫెనాల్స్, ఫైబర్ ఉంటాయి. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వాల్‌నట్‌లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. బరువు తగ్గడం: బరువు తగ్గాలనుకునే వారికి వాల్‌నట్స్ తినడం కూడా ప్రయోజనకరం. వాల్‌నట్స్‌లో ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. ఇది మీ కడుపు ఎక్కువసేపు నిండిన అనుభూతిని ఉంచడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో తినడం: వాల్‌నట్‌లను ముందు రోజు రాత్రి నీటిలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అలాగే ఖాళీ కడుపుతో వాటిని తినడం వల్ల వాల్‌నట్‌లోని పోషకాలు మీ శరీరంలోకి బాగా చేరుతాయి. వివిధ రకాల డ్రై ఫ్రూట్స్‌లో వాల్‌నట్‌లను తినడం ఆరోగ్యానికి మంచిది. అయితే, ఎక్కువగా తినడం వల్ల శరీరంలో సమస్యలు వస్తాయి. మీరు ప్రతిరోజూ ఒకటి లేదా రెండు వాల్‌నట్‌లను తినవచ్చు.

# రోజూ వాడే ఉప్పు గురించి ఎవరికీ తెలియని నిజం!

స్వచ్ఛమైన ఉప్పుకు గడువు తేదీ ఉండదు, కానీ ప్యాకెట్లపై కనిపించే తేదీ అయోడిన్, యాంటీ-కేకింగ్ ఏజెంట్ల ప్రభావం తగ్గడాన్ని సూచిస్తుంది. తేమ, గాలి తగలడం వల్ల అయోడిన్ పోషక విలువ క్షీణిస్తుంది, ఉప్పు ముద్దలుగా మారుతుంది. గడువు ముగిసినా, సరిగ్గా నిల్వ చేస్తే ఉప్పు సురక్షితమే; దాని పోషక విలువ మాత్రమే తగ్గుతుంది. గాలి చొరబడని కంటైనర్లలో నిల్వ చేయడం ఉత్తమం. వంటగదిలో అతి ముఖ్యమైన పదార్థం ఏది అంటే.. అందరూ ఠక్కున చెప్పే సమాధానం ఉప్పు అని. ఎందుకంటే? ఉప్పు లేకుండా ఏ వంటకం రుచికరంగా ఉండదు. కూర ఎంత మంచిదైనా చిటికెడు ఉప్పు లేకపోతే, ఆహారం తినకూడనిదిగా ఉంటుంది. అందుకే ఉప్పు లేని కూర వృథా అనే సామెత ఉంది. రుచిలో మాత్రమే కాకుండా ఆహారాన్ని ఎక్కువ కాలం నిల్వ ఉంచడంలో కూడా ఉప్పు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయితే, మనం ప్రతిరోజూ ఉపయోగించే ఈ ఉప్పుకు గడువు తేదీ ఉంటుందా..? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. మార్కెట్‌లో లభించే ఉప్పు ప్యాకెట్లపై గడువు తేదీని చూసి చాలా మంది అయోమయానికి గురవుతారు. నిజానికి స్వచ్ఛమైన ఉప్పు అంటే సోడియం క్లోరైడ్. ఇది ప్రకృతిలో త్వరగా చెడిపోదు. ఉప్పు తేమను ఆకర్షిస్తుంది. ఇది బ్యాక్టీరియా, సూక్ష్మజీవుల పెరుగుదలను తగ్గిస్తుంది. అయితే, మనం ఉపయోగించే టేబుల్ సాల్ట్ కేవలం ఉప్పు మాత్రమే కాదు. దానిలో అయోడిన్ కూడా కలుపుతారు. శరీరానికి అవసరమైన అయోడిన్‌ను అందించడానికి ఈ పద్ధతిని అవలంబిస్తారు. కాలక్రమేణా గాలి, వెలుతురు తగిలితే, అయోడిన్ కంటెంట్ తగ్గుతుంది. అందుకే తయారీదారులు ప్యాకెట్‌పై గడువు తేదీని సూచిస్తారు. దీని అర్థం ఉప్పు చెడిపోతుందని కాదు, కానీ, దాని పోషక విలువ తగ్గుముఖం పడుతుందని మాత్రమే సూచిస్తుంది. మరో కారణం కూడా ఉంది. ఉప్పు గాలి నుండి తేమను త్వరగా ఆకర్షిస్తుంది. దీనివల్ల అది గట్టిపడి రాతి ముక్కలుగా మారుతుంది. ఈ సమస్యను నివారించడానికి, యాంటీ-కేకింగ్ ఏజెంట్లు అనే పదార్థాలు కలిపి తయారు చేస్తారు. కొంతకాలం తర్వాత ఇవి వాటి ప్రభావాన్ని కోల్పోతాయి. అప్పుడు ఉప్పు ముద్దలుగా మారుతుంది. ఇది కేవలం నాణ్యత, వాడుకలో సౌలభ్యం విషయం మాత్రమే. కాబట్టి, గడువు ముగిసిన ఉప్పు దొరికితే, దానిని వెంటనే పారవేయాల్సిన అవసరం లేదు. అది పొడిగా, వాసన లేనిదిగా, కలుషితం కాకపోతే దానిని ఉపయోగించవచ్చు. అయితే, అయోడిన్ కంటెంట్ తక్కువగా ఉండవచ్చు. అందుకే గాలి చొరబడని కంటైనర్‌లో, తేమ లేని ప్రదేశంలో ఉప్పును నిల్వ చేయడం సరైన పద్ధతి. సరిగ్గా నిల్వ చేస్తే, ఉప్పును చాలా కాలం పాటు సురక్షితంగా ఉపయోగించవచ్చు.



# ప్రజారోగ్య సేవలను మరింత మెరుగుపరచాలి

**వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజా ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వివిధ సామాజిక ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమకూర్చిన అధునాతన పరికరాలను ఉపయోగిస్తూ రోగులకు మరింత విస్తృత సేవ అందించాలని అన్నారు. ఆస్పత్రుల్లో ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత మందుల వివరాల బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గైనకాలజీ, పిల్లల వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో గర్భిణీలు, శిశువులకు సేవలు అందించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. శుక్రవారం సభలకు వైద్యాధికారులు హాజరై ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు లభించే ఉచిత పరీక్షలు, మందులు, చికిత్స పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా ప్రభుత్వాసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచవచ్చని సూచించారు. అతిగా బరువు తక్కువ ఉన్న చిన్నారులను గుర్తించి ఎన్.ఆర్.సికి రిఫర్ చేయాలని అన్నారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆస్పత్రులకు అత్యవసరంగా కావలసిన ఇతర పరికరాలను కొనుగోలు




చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో రోగుల అటెండర్లు కూర్చునేందుకు బెంచీలు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వయసును బట్టి చిన్నారులకు, శిశువులకు ఇవ్వాల్సిన అన్ని రకాల టీకాలను సమయం ప్రకారం ఇవ్వాలని ఆదేశించారు. టీకాల సమయం విషయంలో తల్లిదండ్రులను అప్రమత్తం తెలిపారు. ఇమ్యునైజేషన్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీబీ పరీక్షల సంఖ్య పెంచి జబ్బు ఉన్న వారిని గుర్తించాలని, మందులు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి సనా, జి.జి.హెచ్ ఆర్.ఎం.ఓ నవీన ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహనతోనే సురక్షిత సమాజం

**కరీంనగర్ :** చట్టాల పట్ల అవగాహన లేని కారణంగా చాలా మంది నేరాల బాట పడుతున్నారని, విద్యార్థి దశ నుంచే న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే సురక్షిత సమాజం ఏర్పాటవుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు పిలుపునిచ్చారు. కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామంలోని తెలంగాణా మోడల్ స్కూల్లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఆదేశాలతో న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకుంటూనే, పౌర బాధ్యతలను నెరవేర్చాలని వారు సూచించారు. న్యాయం కేవలం ధనవంతులకే కాదని పేదలకు కూడా అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సలహాలు, సహాయం అందిస్తుందని వివరించారు. సదస్సులో పాల్గొన్న ప్యానల్ న్యాయవాదులు పలు అంశాలపై ప్రసంగించారు. ?మత్తు పదార్థాల సేవనం ఒక సామాజిక రుగ్మత అని న్యాయవాదులు పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాల వల్ల విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం సరదా కోసం మొదలయ్యే అలవాటు, చివరకు నేరాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఎన్.డి.పి.ఎస్ చట్టంలోని సెక్షన్ల గురించి వివరిస్తూ, మత్తు పదార్థాల రవాణా చేసినా లేదా వినియోగించినా బెయిల్ రావడం కష్టమని, కఠిన కారాగార శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థులు అటువంటి అలవాట్లకు దూరంగా ఉంటూ, తమ స్నేహితులను కూడా చైతన్యపరచాలని కోరారు. ప్రస్తుత స్మార్ట్ ఫోన్ యుగంలో ఆన్‌లైన్ నేరాలు పెరిగిపోతున్నాయని న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ నేరగాళ్లు రకరకాల ఆశలు చూపి బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్నారని, ఓటిపి ఓటిపి ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సోషల్ మీడియాలో అపరిచితుల నుంచి వచ్చే




ఫ్రెండ్ రిక్వెస్ట్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా విద్యార్థినులు వ్యక్తిగత ఫోటోలను ఇంటర్నెట్‌లో పెట్టేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఒకరిని కించపరుస్తూ పోస్ట్‌లు పెట్టినా, అసభ్యకర సందేశాలు పంపినా ఐటి చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. సైబర్ వేధింపులకు గురైతే తక్షణమే '1930' నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ర్యాంకుల కోసం, మార్కుల కోసం తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని, ఇది వారి ఎదుగుదలకు ఆటంకమని న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. మానసిక ఒత్తిడిని జయించడానికి క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అవసరమని వివరించారు. వైఫల్యం ఎదురైనప్పుడు పిరికిపంద చర్యలకు పాల్పడకుండా, సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. ప్రణాళికాబద్ధమైన చదువు, క్రీడలు, మరియు పెద్దల సలహాలు తీసుకుంటే ఒత్తిడిని అధిగమించి అద్భుతమైన విజయాలు సాధించవచ్చని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉంటేనే అనుకున్న విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు పెరుక రంగయ్య పటేల్, చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి, ఏ. కిరణ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్, కొడిమ్యాల శ్రీనివాస్, ప్యానెల్ న్యాయవాదులు కీర్తి శ్రీధర్, బొజ్జ శ్రీలక్ష్మి, అశ్విని, యస్. ప్రవీణ్ కుమార్, ఏ. వెంకటేష్, కె.ఆనంద్ భాస్కర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సు తమకు ఎంతో జ్ఞానాన్ని అందించిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానంతరం అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు.

# పార్టీల్లో రెబల్స్ గుబులు

**కరీంనగర్ :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల క్లైమాక్స్ మొదలైంది. పార్టీలు జారీ చేసిన బీ-ఫారాలు ఒకరికి దక్కితే, ఏళ్ల తరబడి పార్టీ కోసం పనిచేసిన తమను విస్మరించారంటూ పలువురు నేతలు స్వతంత్రులుగా జెండా ఎగురవేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6,700 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నప్పటికీ, ఇంకా 12,900 మందికి పైగా అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇందులో మెజారిటీ అభ్యర్థులు ప్రధాన పార్టీలకు చెందిన రెబల్స్ కావడం గమనార్హం. గెలుపు గుర్రాల కంటే, ప్రత్యర్థి గెలుపును అడ్డుకునే ఓట్ల చీలిక వ్యూహంతో వీరు ముందుకు వెళుతుండటం పార్టీల గెలుపు అవకాశాలను దెబ్బతీసేలా ఉంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ సమస్య అత్యధికంగా కనిపిస్తోంది. ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని భావించిన ఆశావాహులు టికెట్ ఆశించారు. కానీ ఇటీవల ఇతర పార్టీల నుంచి చేరిన వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై పాత క్యాడర్ భగ్గుమంటోంది. ఉదాహరణకు జగిత్యాలలో సీనియర్ నేత జీవన్ రెడ్డి , ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య టికెట్ల కేటాయింపు వివాదం రచ్చకెక్కింది. ఇలాంటి పరిస్థితులే మెదక్, గద్వాల వంటి చోట్ల కూడా కనిపిస్తున్నాయి. బీ-ఫారాల పంపిణీలో జరిగిన జాప్యం , సమన్వయ లోపం వల్ల కాంగ్రెస్‌లో రెబల్స్ సంఖ్య పెరిగిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారాయి. పార్టీని నమ్ముకుని ఉన్న స్థానిక నేతలు, టికెట్ దక్కని పక్షంలో తమ రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని భావించి బరిలోకి దిగారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా సొంత పార్టీ వారే భారీగా నామినేషన్లు వేశారు. కొందరు నేతలు ఇతర పార్టీల నుంచి వచ్చిన విమర్శలకు కౌంటర్ ఇవ్వడం కంటే, సొంత పార్టీ అభ్యర్థులనే టార్గెట్ చేయడం అధిష్టానాన్ని ఆందోళనకు గురి






చేస్తోంది. క్రమశిక్షణ చర్యల హెచ్చరికలు జారీ చేసినా చాలా మంది వెనక్కి తగ్గకపోవడం గమనార్హం. కేంద్రంలో అధికారంలో ఉండటం, రాష్ట్రంలోనూ పుంజుకుంటున్నామన్న ధీమాతో ఉన్న బీజేపీలోనూ రెబల్స్ బెడద తప్పలేదు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ పకడ్బందీగా అభ్యర్థులను ఎంపిక చేసినప్పటికీ, కొన్ని చోట్ల ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న వారికి కాకుండా కొత్తగా చేరిన వారికి టికెట్లు ఇచ్చారన్న ఆరోపణలు వస్తున్నాయి. దీంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు రెబల్స్ పై సీరియస్ అయ్యారు. నామినేషన్లు ఉపసంహరించుకోని వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అయినప్పటికీ, నిజామాబాద్, అదిలాబాద్ వంటి ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థులకు రెబల్స్ గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ రెబల్స్ ప్రభావం వల్ల బహుముఖ పోటీ నెలకొంది. విజేతను నిర్ణయించే మేజారిటీ ఓట్లు ఈ స్వతంత్రుల ఖాతాలోకి వెళ్లే ప్రమాదం ఉంది. కేవలం 100 నుండి 500 ఓట్ల తేడాతో గెలుపోటములు నిర్ణయమయ్యే మున్సిపల్ వార్డుల్లో, ఈ రెబల్స్ చీల్చే 50 ఓట్లు కూడా ఫలితాన్ని తారుమారు చేస్తాయి. దీనివల్ల కొన్ని చోట్ల ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓడిపోయి, స్వతంత్రులు కింగ్ మేకర్లుగా లేదా విజేతలుగా అవతరించే అవకాశం ఉంది. ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌లో ఈ రెబల్స్ ఎవరి కొంప ముంచుతారో, ఎవరికి వరం అవుతారో తేలిపోనుంది.

## మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలన

**మహబూబ్ నగర్ :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ నెంబర్ : 11, బండమీదిపల్లి ప్రాంతంలో గల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డి.జానకి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఫిబ్రవరి 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రతా చర్యలపై సంబంధిత అధికారులకు ఎస్పీ గారు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల రాకపోకలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, ఓటర్లు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద కాంపౌండ్ వాల్ లేని ప్రాంతాల్లో తాత్కాలిక బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల అదనపు బందోబస్తు సిబ్బందిని నియమించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తూ, చట్టసౌకర్యాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, మహబూబ్నగర్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ నిర్మూలన రథయాత్ర ప్రారంభించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ




**వనపర్తి :** రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థల ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలన రథయాత్రను జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మరియు జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మరియు జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ప్రాజెక్టు ఆఫీసర్స్ జునైద్ మరియు సుచేత తో కలిసి కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించారు . బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రూపొందించిన కరపత్రాలను మరియు పోస్టర్లను కలెక్టర్ మరియు ఎస్పి ఆవిష్కరించారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్స్ జునైద్ మరియు సుచేత లను జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ శాలువాతో సన్మానించడం జరిగింది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ గేటు వరకు ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహం చేయుటకు ప్రయత్నించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహ నిషేధ రథయాత్ర వాహనం వనపర్తి జిల్లాలోని గ్రామాలలో 30 రోజులపాటు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తుందని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాంబాబు వారి సిబ్బంది, అన్ని విభాగాల జిల్లా స్థాయి అధికారులు, సిడిపిఓలు, డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సిబ్బంది, లేబర్ డిపార్ట్మెంట్ సిబ్బంది, ప్రాజెక్టు కోఆర్డినేటర్స్ అడ్విన్ థామస్, చంద్రశేఖర్, విశ్వకాంత్, సోషల్ మొబిలైజర్స్ రాజశేఖర్ కన్నన్ కుమార్ దివ్యభారతి ముబిన్ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ప్రాజెక్ట్ జోగులాంబ గద్వాల జిల్లా మరియు మహబూబ్నగర్ జిల్లా సిబ్బంది, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సీనియర్ సిబ్బంది శ్రీలక్ష్మి అరుణ జ్యోతి కలెక్టర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు.

**సిద్దిపేట :** సిద్దిపేట నగర పరిధిలోని వేములవాడ కమాన్ సమీపంలో గల శ్రీ రాజరాజేశ్వరి దాబాను శనివారం మున్సిపల్ మరియు టూ టౌన్ పోలీస్ అధికారులు సంయుక్తంగా సీజ్ చేశారు. గత బుధవారం 4.02.2026 రాత్రి సమయంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తో కలిసి నగరంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా హనుమాన్ నగర్‌లోని రాజరాజేశ్వరి దాబాలో ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా కొందరు వ్యక్తులు మద్యం సేవిస్తుండటాన్ని కమిషనర్ స్వయంగా గుర్తించారు. అదే రోజు రాత్రి దాబా యజమాని పోదేన్ల దశరథంతో పాటు మద్యం సేవిస్తున్న ఇతర వ్యక్తులపై సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రీత్ కుమార్ మరియు టూ టౌన్ పోలీసులు కలిసి సదరు దాబాను అధికారికంగా సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ. సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న దాబా లలో ఎవరైనా అక్రమంగా మద్యం వ్యాపారం చేసినా, సిట్టింగ్ ఏర్పాటు చేసినా లేదా బెల్ట్ షాపులు నిర్వహించినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## 'వాట్సాప్ మీ-సేవ' విధానానికి మంచి స్పందన

**హైదరాబాద్ :** తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'వాట్సాప్ మీ-సేవ' విధానానికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు చేర్చే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ డిజిటల్ సేవలకు విశేష ఆదరణ లభిస్తోందని, ఇప్పటికే 3.25 లక్షల మందికి పైగా పౌరులు దీని ద్వారా లబ్ధి పొందారని ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తం 4.5 లక్షల మంది ఈ సేవ కోసం తమ నంబర్లను నమోదు చేసుకున్నారుప్రభుత్వ కార్యాలయాలు, మీ-సేవ కేంద్రాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, పౌరులు తమ అరచేతిలోని ఫోన్తోనే సేవలు పొందేలా ఈ విధానాన్ని రూపొందించారు. గతేడాది నవంబర్ 18న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ సేవలను ప్రారంభించారు. పౌరులు 8096958096 అనే వాట్సాప్ నంబర్కు 'ఊతి' అని సందేశం పంపడం ద్వారా 10కి పైగా ప్రభుత్వ శాఖలకు చెందిన 581 రకాల సేవలను 24 గంటలూ పొందవచ్చు. ఈ సేవలను వినియోగించుకుంటున్న వారిలో అత్యధికులు కులం, ఆదాయం, జనన, మరణ ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. దరఖాస్తుల స్టేటస్ తెలుసుకోవడం, సర్టిఫికెట్లను నేరుగా డౌన్లోడ్ చేసుకోవడం వంటివి కూడా దీని ద్వారా సాధ్యమవుతున్నాయిప్రభుత్వ సేవలతో పాటు రాష్ట్రంలోని 31 ప్రముఖ దేవాలయాలకు సంబంధించిన సేవలను కూడా ఈ వాట్సాప్ నంబర్తో అనుసంధానించారు. దర్శనం టికెట్లు, వసతి గదుల బుకింగ్ వంటివి కూడా దీని ద్వారానే చేసుకునే సౌలభ్యం కల్పించారు.

## నాంపల్లిని కమ్మేసిన పొగ

**హైదరాబాద్ :** హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ లో ఈ రోజు ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. బిల్డింగ్ లోని మొదటి అంతస్తులో మంటలు ఎగిసిపడ్డాయి. మిగతా అంతస్తులకు మంటలు వ్యాపించాయి. బిల్డింగ్ ను పొగ కమ్మేయడంతో లోపల విధుల్లో నిమగ్నమైన సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రాణభయంతో బయటకు పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఐదు ఫైరింజన్లతో వచ్చి మంటలు ఆర్పేశారు. షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు ఎగిసిపడినట్లు అధికారులు తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసి నార్త్‌జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ఫోరెన్సిక్ ల్యాబ్ వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పది రోజుల క్రితం నాంపల్లి బచాస్ ఫర్నీచర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే.

# బిజినెస్

## ఎస్‌బిఐ వినియోగదారులకు ఇక నుంచి ఛార్జీల మోతే!




దేశీయ బ్యాకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఖాతాదారులకు షాకిచ్చింది. ఇప్పటి వరకు ఆన్‌లైన్ ద్వారా ఉచితంగా అందుబాటులో ఉన్న ఐఎంపీఎస్ (ఎంఖూ) నగదు బదిలీ సేవలపై సర్వీస్ ఛార్జీలు వసూలు చేయాలని నిర్ణయించింది. ఈ కొత్త నిబంధనలు 2026, ఫిబ్రవరి 15 నుంచి అమలులోకి రానున్నాయి. అయితే, సాధారణంగా అత్యవసర నగదు బదిలీల కోసం వినియోగించే ఎంఖూ సేవలపై బ్యాంక్ పరిమితులను విధించింది. దీని ప్రకారం.. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ మరియు యోనో యాప్ ద్వారా చేసే లావాదేవీలకు ఈ ఛార్జీలు వర్తిస్తాయి. బ్యాంక్ వెల్లడించిన వివరాల ప్రకారం.. రూ. 25,000 వరకు ఎటువంటి ఛార్జీలు ఉండవు. రూ.25,001 నుంచి రూ.1,00,000 వరకు రూ.2 ప్లస్ జీఎస్టీ, రూ.1,00,001 నుంచి రూ. 2,00,000 వరకు రూ.6 ప్లస్ జీఎస్టీ, రూ.2,00,001 నుంచి రూ.5,00,000 వరకు రూ.10 ప్లస్ జీఎస్టీ చార్జ చయనున్నారు. కాగా, రూ.25 వేల లోపు చేసే లావాదేవీలపై ఎటువంటి ఛార్జీలు విధించకపోవడం సామాన్య వినియోగదారులకు కొంత ఉపశమనం కలిగించే అంశం. నేరుగా బ్యాంకు బ్రాంచ్‌కు వెళ్లి చేసే ఎంఖూ ఛార్జీలలో ఎటువంటి మార్పు లేదు. అవి పాత పద్ధతిలోనే రూ.2 నుంచి రూ.20 వరకు కొనసాగుతాయి. అదేవిధంగా డిఫెన్స్, కేంద్ర ప్రభుత్వం, రైల్వే, పోలీసు సిబ్బందికి చెందిన శాలరీ అకౌంట్లకు, అలాగే కొన్ని ప్రత్యేక సేవింగ్స్ ఖాతాలకు మాత్రం ఈ ఛార్జీల నుంచి మినహాయింపు ఉంటుంది.

## కిమ్స్ ఆదాయం రూ.1,003 కోట్లు




కృష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరు త్రైమాసికంలో తొలిసారిగా రూ.1,000 కోట్ల ఆదాయ మైలురాయిని అధిగమించింది. సమీక్షా త్రైమాసిక ఆదాయం రూ.1,003 కోట్లుగా నమోదైంది. 2024–25 ఇదే కాల ఆదాయం రూ.790 కోట్ల కంటే, ఇది 27% అధికం. ఇదే సమయంలో సంస్థ నికర లాభం మాత్రం రూ.93 కోట్ల నుంచి రూ.52 కోట్లకు పరిమితమైంది. కొత్తగా ప్రారంభించిన బెంగళూరు, థానే యూనిట్ల నిర్వహణ ఖర్చులు పెరగడమే ఇందుకు కారణమని సంస్థ వివరించింది. చికిత్స కోసం వచ్చే రోగుల సంఖ్య పెరిగిందని, ఒక్కో పడక ద్వారా వచ్చే సగటు ఆదాయం గత ఏడాదితో పోలిస్తే 20.5% వృద్ధితో రూ.46,341కి చేరుకుందని పేర్కొంది. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రల్లోని 25 ఆసుపత్రుల్లో సంస్థకు 7,100 పడకల సామర్థ్యం ఉంది. వివిధ దశల్లో ఉన్న కొత్త ఆసుపత్రుల ద్వారా, పడకల సామర్థ్యం 9,100కు చేరుతుందని కిమ్స్ సీఎండీ బి.భాస్కర రావు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరాన్ని మరింత వృద్ధితో ముగిస్తామన్న విశ్వాసం ఉందన్నారు.

# భారత ఎగుమతిదారులు, ఎంఎస్‌ఎంఇ రంగానికి సువర్ణావకాశం




భారత్ అమెరికా దేశాల మధ్య కుదిరిన చారిత్రాత్మక ఒప్పందానికి సంబంధించిన అధికారిక ముసాయిదా విడుదలైంది. దీంతో ఇరు దేశాల నేతలు ఈ చారిత్రక ఒప్పందం పై హర్షం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా ప్రకటనలు విడుదల చేస్తున్నారు.అయితే ఈ ఒప్పందం వల్ల ఎవరికి లాభం, ఎవరికి నష్టం అనే క్లారిటీ ఇప్పుడిప్పుడే వస్తుంది. భారత్, అమెరికాల ఒప్పందం కారణంగా.. భారతీయ ఎగుమతిదారులకు సుమారు 30 ట్రిలియన్ డాలర్ల అమెరికా మార్కెట్ అందుబాటులోకి రానున్నట్లు మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. ఇందులో ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వ్యవస్థాపకులు మరియు స్టార్టప్ ఆవిష్కర్తలు తమ ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేయడానికి భారీ అవకాశాలు లభిస్తాయి. అమెరికా తన దిగుమతి సుంకాలను 18 శాతానికి తగ్గించడం వల్ల టెక్స్‌టైల్స్, లెదర్, ఫుట్‌వేర్, ప్లాస్టిక్, హ్యాండీక్రాఫ్ట్స్ వంటి రంగాలకు చెందిన తయారీదారులు అంతర్జాతీయ విపణిలో గొప్ప లాభాలను పొందే అవకాశం ఉంది. తాజా పరిణామాలతో ఎవరికి లాభం ఎవరికి నష్టం అనే విషయాలను ఇక్కడ చూద్దాం. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం కేవలం ఆర్థిక వృద్ధికే పరిమితం కాకుండా, దేశంలో లక్షలాది కొత్త ఉద్యోగాల సృష్టికి మార్గం సుగమం చేస్తుంది. ఎగుమతులు పెరగడం వల్ల తయారీ, సేవా రంగాల్లో నూతన అవకాశాలు లభిస్తాయి, ఇవి ప్రధానంగా యువత, మహిళా కార్మికులకు ఎంతో మేలు చేస్తాయి. దీనివల్ల దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు పెరిగి, మధ్యతరగతి, గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని అంచనా వేయబడింది. ఈ ఒప్పందం కారణంగా భారత్ రైతులు, వ్యవసాయ రంగానికి నష్టం కలిగే అవకాశం ఉందని మొదట అనే విమర్శలు వచ్చాయి. అయితే దేశీయ వ్యవసాయ రంగంపై ప్రభావం చూపకుండా కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంది. భారత్ తన రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, సున్నితమైన వ్యవసాయ, పాడి ఉత్పత్తులైన వరి, గోధుమ, మొక్కజొన్న, పాలు, చీజ్, పౌల్ట్రీ వంటి వాటిని ఈ ఒప్పందం పరిధిలోకి రాకుండా పూర్తి రక్షణ కల్పించింది. దీనివల్ల అమెరికా నుంచి వచ్చే చౌకైన అగ్రి–ఉత్పత్తుల వల్ల మన రైతులు నష్టపోయే ప్రమాదం లేకుండా ప్రభుత్వం జాగ్రత్త పడింది. ఈ ఒప్పందం కారణంగా అమెరికా నుంచి అనే వస్తువులు భారత్‌లోకి దిగుమతి అవుతాయి. దీంతో భారతీయ కంపెనీలు అమెరికా నుంచి వచ్చే నాణ్యమైన ఉత్పత్తులతో పోటీ పడాల్సి ఉంటుంది. అమెరికా కూడా పరస్పర ప్రాతిపదికన కొన్ని రాయితీలను పొందుతుంది కాబట్టి, మన దేశీయ మార్కెట్లోకి వచ్చే అమెరికా వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. ఇది భారతీయ వినియోగదారులకు లాభం చేకూర్చినప్పటికీ, దేశీయ తయారీదారులు తమ నాణ్యతను పెంచుకుని పోటీని పెట్టుకోవాల్సిన సవాలును ఎదుర్కొంటారు. ముఖ్యంగా విమాన విడిభాగాలు, జెనరిక్ ఫార్మా రంగాలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మెరుగు పడాల్సి ఉంటుంది.

## ఆన్‌లైన్ మోసాల బాధితులకు రూ. 25,000 పరిహారం




ఈసారి ద్రవ్య పరపతి విధాన కమిటీసమావేశంలో ఆర్‌బీఐ కీలక ప్రతిపాదన చేసింది. చిన్న మొత్తంలో జరిగే మోసపూరిత లావాదేవీలలో నష్టపోయిన వినియోగదారులకు రూ. 25,000 వరకు పరిహారం అందించడానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్‌ను ప్రతిపాదిస్తుందని గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం తెలిపారు. వినియోగదారుల రక్షణ, డిజిటల్ చెల్లింపుల భద్రతను పెంచడానికి ఆర్‌బీఐ తీసుకున్న అనేక చర్యల్లో ఇది భాగం. దీనికి సంబంధించి మార్గదర్శకాలను త్వరలో జారీ చేస్తామని గవర్నర్ స్పష్టం చేశారు. ఈ పరిహార ప్రయోజనం జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే వస్తుందని, ప్రతి సంవత్సరం కాదు. వినియోగదారులు అప్రమత్తంగా ఉండటానికి, పదే పదే తప్పులు చేయకుండా నిలువరించడానికే ఈ పరిమితిని నిర్ణయించారు. చెల్లించాల్సిన మొత్తం నష్టంలో 85 శాతం లేదా రూ. 25,000, ఈ రెండింటిలో ఏది తక్కువ అయితే అదిగా లెక్కిస్తారు. ఉదాహరణకు నష్టం రూ. 50,000 అయితే, 85% అంటే రూ. 42,500 అవుతుంది. కానీ ఆర్‌బీఐ రూ. 25,000 మాత్రమే చెల్లిస్తుంది. అదే, నష్టం రూ. 20,000 అయితే, 85 శాతం అంటే రూ. 17,000, కాబట్టి పరిహారం రూ. 17,000 ఇస్తారు. ఆర్‌బీఐ డేటా ప్రకారం, 2023–24 ఆర్థిక సంవత్సరంలో 29,080 మోసాలు, రూ. 1,457 కోట్ల నష్టాలు నమోదయ్యాయి. ఆ తర్వాత 2024–25 ఆర్థిక సంవత్సరంలో కార్డ్, ఇంటర్నెట్ ఆధారిత లావాదేవీలకు సంబంధించిన 13,469 మోసాల కేసులు నమోదయ్యాయని, వీటి వల్ల రూ. 520 కోట్ల నష్టం వాటిల్లిందని బ్యాంకులు నివేదించాయి. అలాగే, బ్యాంకులు కస్టమర్లకు అవసరంలేని, పూర్తి సమాచారం ఇవ్వకుండా రుణాలివ్వడం, రుణాల రికవరీ, అప్పులను వసూలు చేయడానికి ఏజెంట్ల వినియోగంపై మార్గదర్శకాలను జారీ చేస్తామని ఆర్‌బీఐ పేర్కొంది.

# స్పోర్ట్స్

## అఫ్గనిస్థాన్ మహిళా క్రికెటర్లకు మద్దతిస్తున్నా..

# తుది నిర్ణయం ఐసీసీదే!



పురుషుల టీ20 ప్రపంచకప్ లీగ్ మ్యాచ్‌కు ముందు అఫ్గనిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ప్రభుత్వ ఆంక్షలతో విదేశాల్లో తలదాచుకుంటున్న తమ దేశ మహిళా క్రికెటర్లకు అతడు మద్దతు తెలిపాడు. న్యూజిలాండ్‌తో మ్యాచ్ సన్నద్ధతపై మాట్లాడిన రషీద్‌ను మీరు అఫ్గనిస్థాన్ మహిళా క్రికెటర్లకు మద్దతిస్తారా?అని విలేకరులు ప్రశ్నించారు. అందుకు రషీద్ ఖాన్ కచ్చితంగా మద్దతిస్తాను అని బదులిచ్చాడు. ఐదేళ్ల క్రితం అఫ్గనిస్థాన్‌లో తాలిబాన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల హక్కులు హరించిపోయాయి. విద్యావంతులు, మేధావులు, మహిళా క్రికెటర్లు విదేశాల్లో తలదాచుకుంటున్నారు. ప్రభుత్వం ఆంక్షల నేపథ్యంలో పలువురు అమ్మాయిలు, మహిళలు క్రికెట్ ఆశను చంపుకొని బతికేస్తున్నారు. తమ అభిరుచిని గౌరవించి.. ఆడేందుకు అనుమతివ్వాలని వారు కోరుతున్నారు. ఇటీవలే పురుష క్రికెటర్లు బహిరంగంగా మద్దతు తెలపాలని మహిళా ప్లేయర్ ఫిరూజా అమిరి అభ్యర్థించింది. దాంతో.. ప్రపంచకప్ వేదికను మించిన బిగ్ స్టేజ్ ఉంటుందా? అనుకున్నాడేమో నాకేం అభ్యంతరం లేదని రషీద్ ఖాన్ పేర్కొన్నాడు. 'అఫ్గనిస్థాన్ మహిళల జట్టు కచ్చితంగా ఆడాలి. ఐసీసీ పూర్తి సభ్యత్వం కలిగిన జట్టుగా గుర్తించాలి. ఈ విషయం ఐసీసీకి, అఫ్గన్ క్రికెట్ బోర్డుకు తెలుసు. ఏ వేదికపై అయినా.. ఎవరైనా అఫ్గనిస్థాన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారంటే చాలా సంతోషం. నిజంగా అది మాకు గర్వపడాల్సిన సందర్భం. అయితే ఈ అంశంపై అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు, ఐసీసీ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఆటగాళ్లుగా మేము ఇందులో ఏం చేయలేం. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో మేము చేయగలిగేది చాలా తక్కువే. అధికారంలో ఉన్నవారు ఈ విషయాన్ని ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నా' అని ప్రీ–మ్యాచ్ మీడియా సమావేశంలో కాబూలీ సారథి వెల్లడించాడు.

### ఐసీసీ కీలక నిర్ణయం

శరణార్థులుగా విదేశాల్లో నివసిస్తున్న అఫ్గనిస్థాన్ మహిళా క్రికెటర్లకు అండగా నిరుడు ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లను వీక్షించే అవకాశం కల్పించింది. అంతేకాదు బీసీసీఐ, ఇంగ్లండ్ బోర్డు, ఆస్ట్రేలియా బోర్డు సహకారంతో అఫ్గన్ మహిళా క్రికెటర్లకు శిక్షణ శిబిరాలు, దేశవాళీ మ్యాచ్‌లు ఆడించాలని తీర్మానించింది.

## అప్పుడు ముంబై క్రికెటర్.. ఇప్పుడు అమెరికా ఆల్‌రౌండర్..!




స్వదేశంలో ఆరంభమైన పురుషుల టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు తొలి లీగ్ మ్యాచ్‌కు సిద్ధమైంది. గత సీజన్‌లో సంచలన విజయాలతో సూపర్ సిక్స్‌కు దూసుకొచ్చిన యూఎస్‌ఏతో టీమిండియా తలపడనుంది. ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి భారత స్టార్లపైనే ఉండగా.. అమెరికా జట్టులోని శుభమ్ రంజనే (రాష్ట్రబఎష్ఘుఎ ఘుఅయిఖఅవ) ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాడు. కారణం ఏంటంటే.. ఒకప్పుడు అతడు ముంబై జట్టుకు ఆడాడు. ఇప్పుడు విశ్వ వేదికపై అదే ముంబైలోని వాంఖడే స్టేడియంలో అతడు టీమిండియాతో తలపడనుతున్నాడు. స్వదేశం విడిచి.. కొత్త జట్టుకు ఆడాల్సి రావడంపై శుభమ్ ఏం చెప్పాడంటే..? ఆల్‌రౌండర్‌గా అమెరికా వరల్డ్‌కప్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్న శుభమ్ రంజనే సొంతగడ్డపై ఆడేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాడు. ఒకప్పుడు ముంబై తరఫున ఆడిన అతడు.. శనివారం సాయంత్రం తొలి లీగ్ మ్యాచ్‌లో యూఎస్ఏ జెర్సీతో బరిలోకి దిగనున్నాడు. వాంఖడేలో ప్రాక్టీస్ సందర్భంగా పాత రోజులను గుర్తు చేసుకున్న శుభమ్.. అవకాశాలు రాకనే అమెరికా వెళ్లానని ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫోతో చెప్పాడు. 'వరల్డ్‌కప్‌లో ఆడాలనేది నా చిన్నప్పటి కల. ఇప్పుడు ఆ సమయం రానే వచ్చింది. స్వదేశం వచ్చి భారత జట్టుతోనే తలపడడం థ్రిల్లింగ్‌గా అనిపిస్తోంది. అప్పట్లో ముంబై జట్టులో బలమైన బ్యాటింగ్ లైనప్ ఉండేది. సూర్యకుమార్ యాదవ్, అజింక్యా రహానే, ఆదిత్య తారే, అభిషేక్ నాయర్, శ్రేయాస్ అయ్యర్, సిద్దేశ్ లాడ్.. ఇలా బ్యాటింగ్ ఆర్డర్ దుర్భేద్యంగా ఉండేది. అలాగనీ నాకు అవకాశాలు రాలేదని చెప్పను. కానీ, ఆ సమయంలో బ్యాటింగ్ యూనిట్‌లో నాకు మిడిలార్డర్ ఆల్‌రౌండర్‌గా చోటు దక్కలేదు. ఆ రోజుల్లో నా ప్రతిభను, శక్తి సామర్థ్యాలను చాటలేకపోయాను. అందుకని నేను నిరుత్సాహపడలేదు. కొత్త అవకాశాలు వెతుక్కుంటూ అమెరికా వెళ్లాను. అక్కడ క్లబ్ క్రికెట్‌లో రాణించి వరల్డ్‌కప్ బెర్తు సాధించాను' అని తన కెరీర్లో టర్నింగ్ పాయింట్‌ను పంచుకున్నాడు శుభమ్. నాలుగేళ్ల క్రితం ఆగస్టు 22న శుభమ్ తన భార్య మౌసమ్ పటేల్‌తో కలిసి అమెరికాలో వాలిపోయాడు. అక్కడి సియాటెల్‌లో దిగిన అతడు.. అమెరికా టీ20 లీగ్.. మేజర్ లీగ్ క్రికెట్(మీజ)లో ఆడాలని నిర్ణయించుకున్నాడు. 2023లో ఐపీఎల్ జట్ల యజమానులు కొందరు ఈ లీగ్‌లో భాగం కాగా.. రంజనేకు అవకాశం వచ్చింది.

## అర్ధ శతకంతో మెరిసిన హెట్‌మైర్.. స్కాట్లాండ్ బోణీ కొట్టేనా?




టీ20 ప్రపంచకప్ తొలి లీగ్ మ్యాచ్‌లో షిమ్రాన్ హెట్‌మైర్(64) చెలరేగాడు. ఈడెన్ గార్డెన్స్‌లో స్కాట్లాండ్ బౌలర్లను ఉతికేస్తూ మెరుపు అర్ధ శతకంతో జట్టుకు భారీ స్కోర్ అందించాడు. ఓపెనర్ బ్రాండన్ కింగ్(35) శుభారంభమివ్వగా.. హిట్‌మైర్ భారీ సిక్సర్లతో అలరించాడు. రొవ్‌మన్ పావెల్(24) జతగా ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడిన ఈ చిచ్చరపిడుగు ప్రపంచకప్‌లో విండీస్ తరఫున వేగవంతమైన హాఫ్ సెంచరీ బాదాడు. ఆఖర్లో షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(26) దంచేయగా నిర్ణీత ఓవర్లలో విండీస్ 182 పరుగులు చేసింది. ప్రపంచకప్ ఆరంభ పోరులో వెస్టిండీస్ భారీ స్కోర్ బాదింది. ఈడెన్ గార్డెన్స్‌లో ఓపెనర్లు బ్రాండన్ కింగ్(35), షాయ్ హోప్(19)లు శుభారంభమివ్వగా షిమ్రాన్ హిట్‌మైర్(64) విధ్వంసక అర్ధశతకంతో స్కాట్లాండ్ బౌలర్లను బెంబేలెత్తించాడు. లీస్క్ ఓవర్లో హోప్ బౌల్డయ్యాక క్రీజులోకి వచ్చిన హిట్‌మైర్ తొలి బంతినే గాల్లోకి లేపి ఔటయ్యే ప్రమాదం తప్పించుకున్నాడు. ఐపీఎల్ అనుభవంతో రెచ్చిపోయిన ఈ లెఫ్ట్ హ్యాండర్ 22 బంతుల్లోనే ఫిఫ్టీ సాధించాడు. మరో ఎండ్‌లో రొవ్‌మన్ పావెల్(24)సైతం ధనాధన్ ఆడాడు. మూడో వికెట్‌కు 80 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని విడదీశాడు. కాసేపటికే బ్రాడ్ కర్రీ బౌలింగ్‌లో హిట్‌మైర్ ఔట్ కాగా.. షెర్ఫానే రూథర్‌ఫోర్డ్ మెరుపు ఇన్నింగ్స్‌తో స్కాట్లాండ్ బౌలర్లను హడలెత్తించాడు. ఆఖరి ఓవర్లో రొమారియో షెపర్డ్(6 నాటౌట్) సిక్సర్ బాదగా విండీస్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేయగలిగింది.



## 'టాక్సిక్' తెలుగు రాష్ట్రాల డీల్ క్లోజ్..

రాకింగ్ స్టార్ యశ్ ప్రెస్టీజియస్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. హై ఎక్స్‌పెక్టేషన్స్‌తో తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 19న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే.. రిలీజ్‌కు ముందే 'టాక్సిక్' సరికొత్త రికార్డ్స్‌ను క్రియేట్ చేస్తోంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఈ సినిమా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన హక్కులను రూ.120 కోట్లకు సొంతం చేసుకున్నారు. దీంతో ఇది నాన్ తెలుగు సినిమాకు కోసం జరిగిన ఆల్‌టైమ్ బిగ్గెస్ట్ డీల్‌గా మారింది. ఈ ఏడాది విడుదల కానున్న మోస్ట్ అవెయిటెడ్ మూవీగా టాక్సిక్ కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో టాక్సిక్ నిర్మాతలకు శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్‌కు మధ్య ఈ హిస్టారికల్ డీల్‌తో సినిమాపై బజ్ మరింతగా పెరిగింది. ఏపీ, తెలంగాణ హక్కుల కోసం మూడు అగ్ర సంస్థలు పోటీ పడగా చివరకు దిల్ రాజు నేతృత్వంలోని శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్‌కు ఈ డీల్ దక్కింది. ఈ సందర్భంగా శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ దిల్ రాజు మాట్లాడుతూ.. "ఇండియన్ సినీ ఇండస్ట్రీలోని పెద్ద స్టార్స్‌లో యశ్ ఒకరు. కెజియఫ్ 2 తర్వాత ఆయన మార్కెట్ మరింతగా పెరిగింది. ఆయన నెక్స్ట్ సినిమా టాక్సిక్ కోసం ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. నాలుగేళ్ల తర్వాత వస్తోన్న ఈ సినిమాపై ఉన్న అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇలాంటి ప్రెస్టీజియస్ మూవీని మా ఎస్‌వీసీ బ్యానర్‌పై తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు రానుండటం చాలా ఆనందంగా ఉంది. యశ్‌తో ఇలాగే మరిన్ని సినిమాలు చేయాలని ఆశిస్తున్నాం" అన్నారు.




## మరో అర్జున్ రెడ్డి? ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్న 'నిలవే' ట్రైలర్!

టాలీవుడ్ యువ నటులు సౌమిత్ రావు, శ్రేయాసి సేన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'నిలవే' వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 13న ఈ చిత్రం థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను వదిలింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ విడుదలైనప్పటి నుంచి సినీ ప్రియులు దీనిని సందీప్ రెడ్డి వంగా 'అర్జున్ రెడ్డి' సినిమాతో పోలుస్తున్నారు. ట్రైలర్‌లో హీరో ఎమోషన్స్, మేకింగ్ స్టైల్ మరియు రొమాంటిక్ సీన్స్ చాలా రా (ఘుఇ) గా మరియు బోల్డ్‌గా ఉండటంతో , నెటిజన్లు దర్శకుడు సౌమిత్ రావును సందీప్ వంగా స్టూడెంట్‌లా ఉన్నాడే అని ప్రశంసిస్తున్నారు. లవ్‌స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంలో హర్ష చెముడు, సుప్రియా ఐసోలా, జీవన్ కుమార్ కీలక పాత్రల్లో కనిపిస్తుండగా.. సౌమిత్ రావు & సాయి వెన్నం సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి కళ్యాణ్ నాయక్ సంగీతాన్ని అందించాడు.

## క్రూరమైన పాత్రలో రిషబ్ సాహ్నీ



విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వంలో రాబోతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'నాగబంధం'. ఈ వేసవిలో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ చిత్రం నుంచి తాజాగా టీజర్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. మహా శివరాత్రి స్పెషల్‌గా ఈ నెల15న టీజర్ విడుదల కానున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఈ ఇతిహాస కథనంలోని మరో కీలక పాత్ర ఫస్ట్ లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. బాలీవుడ్ 'ఫైటర్'లో తన అద్భుతమైన ప్రజెన్స్‌తో ఆకట్టుకున్న రిషబ్ సాహ్నీ నాగబంధంలో ఆఫ్ఘన్ సుల్తాన్ అబ్దాలి పాత్రను పోషిస్తున్నట్లు అఫీషియల్‌గా ప్రకటించారు. 1750లో బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో భారత్‌లో అబ్దాలీ చేసిన దండయాత్రలు, దేవాలయాల దోపిడీ, అపార సంపద కోసం అతడు చేసిన క్రూర ప్రయత్నాలను చూపించబోతున్నారు. ఇక రిలీజ్ చేసిన ఈ హై-వోల్టేజ్ పోస్టర్‌లో చుట్టూ మెరుస్తున్న కళ్లతో ఉన్న తోడేళ్ల గుంపు అతని చుట్టూ చేరడం పాత్రలోని క్రూరత్వాన్ని మరింత పెంచుతుండగా.. సినిమాపై మరింత క్యూరియాసిటీ పెంచుతోంది.



## ఫంకీ ట్రైలర్.. అనుదీప్ మార్క్ కామెడీ, పంచులు

గతేడాది 'లైలా' సినిమాతో బొక్కబోర్లా పడ్డాడు హీరో విశ్వక్‌సేన్. ఈసారి ఎటువంటి ప్రయోగాలు చేయకుండా కామెడీ జానర్ ఎంచుకున్నాడు. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ దర్శకత్వంలో ఫంకీ సినిమా చేశాడు. డ్రాగన్ బ్యూటీ కయాదు లోహర్ కథానాయికగా నటించింది. శనివారం (ఫిబ్రవరి 7న) ఫంకీ ట్రైలర్ రిలీజ్ చేశారు.

### ట్రైలర్ నిండా పంచులే

ట్రైలర్ ప్రారంభం నుంచే పంచులతో, కామెడీతో అదిరిపోయింది. మీ అమ్మకు ఆపరేషన్ చేయాలంటే నాకు రాదు డాక్టర్ అన్న డైలాగ్‌తో వీడియో మొదలైంది. ఓనర్‌కు రెంట్ కట్టుడు వంటివన్నీ నాకు గలీజ్ అనిపిస్తయ్ అంటాడు హీరో. ట్రైలర్ ముగింపు వరకు పంచులకు లోటే లేకుండా కట్ చేశారు. మొత్తానికి ట్రైలర్‌తోనే మంచి హైప్ ఇచ్చారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ మూవీ ఫిబ్రవరి 13న విడుదలవుతోంది.

## 'ధురంధర్' బ్యూటీ షాకింగ్ రియాక్షన్!

బాలీవుడ్ యంగ్ బ్యూటీ ఆయేషా ఖాన్ 'ధురంధర్'లో 'షరారత్' సాంగ్‌తో ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ అమ్మడు ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉంది. వరుస అవకాశాలు అందుకుంటోంది. తాజాగా, ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ బ్యూటీ, తనను స్టార్ డాన్సర్లు నోరా ఫతేహి, తమన్నా భాటియాతో పోల్చడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో తనను వారిద్దరితో పోలుస్తూ వస్తున్న రీల్స్‌ను తాను చూశానని, అయితే వారితో తనను పోల్చుకోవడం అస్సలు నచ్చదని క్లారిటీ ఇచ్చింది. "నోరా, తమన్నా అద్భుతమైన మహిళలు. నోరా స్టేజ్ పెర్ఫార్మెన్స్, ఎనర్జీ చూస్తుంటే నాకు ఆశ్చర్యం వేస్తుంది.. తను చేసేది నేను ఎప్పటికీ చేయలేను" అంటూ నోరాపై తనకున్న గౌరవాన్ని చాటుకుంది. ఇక తమన్నా గురించి మాట్లాడుతూ.. "తమన్నా ఎప్పటి నుంచో ఇండస్ట్రీలో ఉంది. ఎన్నో గొప్ప పనులు చేస్తోంది. 'ఆజ్ కీ రాత్' సాంగ్‌లో ఆమెను చూసి నేను ఫిదా అయిపోయాను. నేను ఇండస్ట్రీకి కొత్త, ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉంది" అని ఆయేషా చెప్పుకొచ్చింది. ఎవరైనా తనను వారితో పోల్చితే తనకు సంతోషం కలగదని, వారి జర్నీ వేరని స్పష్టం చేసింది. అదే విధంగా తన కో-స్టార్ క్రిస్టల్ డిసౌజాతో మనస్పర్థలు ఉన్నాయనే వార్తలను కూడా ఆమె కొట్టిపారేసింది. తామిద్దరం అప్పుడప్పుడు కలుస్తూనే ఉంటామని, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా ఆయేషా ఖాన్ క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి.





## గ్లోబల్ బ్యూటీకి మరో బంపర్ ఆఫర్

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఇండియన్ సినిమా బాక్సాఫీస్‌పై దండయాత్రకు సిద్ధమైంది. అటు టాలీవుడ్, ఇటు బాలీవుడ్ నుంచి భారీ ప్రాజెక్టులతో ఆమె వార్తల్లో నిలిచింది. దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' తో ఆమె టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వనుంది. ఈ సినిమాలో మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనుండగా, ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. ఇదిలా ఉంటే.. తాజాగా, ప్రియాంక చోప్రాకు సంబంధించిన మరో హాట్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సూపర్ హీరో ఫ్రాంచైజీ 'క్రిష్-4'లో ఆమె లీడ్ రోల్‌లో కనిపించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. హృతిక్ రోషన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మళ్లీ ప్రియాంకనే హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం. హృతిక్-ప్రియాంక జోడీగా గతంలో వచ్చిన 'క్రిష్' సిరీస్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న నేపథ్యంలో, అదే మ్యాజిక్‌ను మరోసారి రిపీట్ చేయాలనే ఆలోచనతో మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాతో చాలా ఏళ్ల విరామం తర్వాత ప్రియాంక చోప్రా బాలీవుడ్‌లో గ్రాండ్ కంబ్యాక్ ఇవ్వనుంది.

## ది ప్యారడైజ్'పై భారీ అంచనాలు..

### జోరుగా నాని గ్రాండ్ ఎంట్రీ సాంగ్ షూట్ ..!

చీఖఅఱ । 'న్యాచురల్ స్టార్ నాని దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ కొనసాగుతోంది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'దసరా' సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడంతో, ఈ కొత్త ప్రాజెక్టుపై ఇండస్ట్రీలోనే కాకుండా ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ విజయానికే కొనసాగింపుగా ఈసారి మరింత భారీ స్థాయిలో సినిమాను రూపొందిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ శంషాబాద్‌లో ప్రత్యేకంగా వేసిన భారీ సెట్స్‌లో నాని ఇంట్రడక్షన్ సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటను సినిమాకే హైలైట్‌గా నిలిచేలా గ్రాండ్‌గా రూపొందిస్తున్నట్లు చిత్ర యూనిట్ చెబుతోంది. నాని కెరీర్‌లోనే ఇది అత్యంత మాస్ మరియు స్టైలిష్ ఎంట్రీ సాంగ్ అవుతుందనే టాక్ వినిపిస్తోంది. పాటలో భారీ డ్యాన్స్ మూమెంట్స్, ప్రత్యేక సెట్స్, వందలాది మంది డ్యాన్సర్లు పాల్గొంటుండటంతో ఈ సీన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో నాని 'జడల్' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నాడు. రఫ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో ఆయన కనిపించబోతున్నాడని ఇప్పటికే విడుదలైన పోస్టర్ల ద్వారా స్పష్టమైంది. కథ పరంగా కూడా ఇది యాక్షన్, ఎమోషన్, డ్రామా మేళవింపుతో ఉండబోతోందని సమాచారం. మొదట ఈ సినిమాను మార్చి 26న విడుదల చేయాలని భావించినా, ఇప్పుడు 2026 జూలై 25కు వాయిదా వేసే ఆలోచనలో ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. హీరోయిన్‌గా కయాదు లోహర్ నటిస్తుండగా, సీనియర్ నటులు మోహన్ బాబు, సోనాలి కులకర్ణి, బాబు మోహన్, తనికెళ్ల భరణి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. బలమైన నటీనటుల ఎంపికతో సినిమాకు మరింత బలం చేకూరినట్లు అభిమానులు భావిస్తున్నారు.సంగీత బాధ్యతలను రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ చేపట్టడం మరో ప్రధాన ఆకర్షణగా మారింది. ఇప్పటికే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. విజువల్స్, టెక్నికల్ విలువల పరంగా కూడా సినిమా హాలీవుడ్ స్థాయిలో ఉండబోతుందని చిత్ర యూనిట్ సంకేతాలు ఇస్తోంది. మొత్తంగా 'దసరా' తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కాంబోలో వస్తున్న 'ది ప్యారడైజ్' టాలీవుడ్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్‌గా మారింది. రిలీజ్ డేట్‌పై అధికారిక ప్రకటన వెలువడితే అభిమానుల్లో ఉత్సాహం మరింత రెట్టింపు కావడం ఖాయం.




Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108

ధర్మఘంట

# నగర అభివృద్ధిలో బండి సంజయ్ పాత్రలేదనడం హాస్యాస్పదం

**: బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు.**

**ధర్మఘంట, ఫిబ్రవరి 07, కరీంనగర్:**

నగర అభివృద్ధిలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పాత్ర లేదని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదం అని బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరంలోని భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో శనివారం రోజు విలేకరుల సమావేశంలో సునీల్ రావు మాట్లాడుతూ నగరం అభివృద్ధిలో బీఆర్ఎస్ పాత్ర ఉందని ప్రజలను మభ్యపెట్టే వ్యాఖ్యలు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేయడం చాలా దుర్మార్గం అన్నారు. 2017 లో కరీంనగర్ నగరపాలక సంస్థ కు స్మార్ట్ సిటీ హోదా వస్తే 2020 వరకు ఎలాంటి అభివృద్ధి పనులు జరగకపోవడానికి కారణాలు ఏమిటో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థ అభివృద్ధిలో బండి సంజయ్ కుమార్ తన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చిన ప్రజల నాయకుడని కొనియాడారు.మున్సిపల్ కార్పోరేషన్ లో కార్పోరేటర్ గా పని చేసి కరీంనగర్ నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రస్తుతం కేంద్ర మంత్రిగా నగర ప్రజలకు విశేష సేవలు అందించిన గొప్ప నాయకులు బండి సంజయ్ అని అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో కరీంనగర్ నగరంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు కళ్ల ముందు కనబడుతుందన్నారు.2017 లో కేంద్ర ప్రభుత్వం కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా ప్రకటిస్తే 2020 జనవరిలో మేము మేయర్ గా ప్రమాణ స్వీకారం చేసే వరకు కేవలం 19 లక్షల రూపాయల అభివృద్ధి పనులు మాత్రమే జరిగాయన్నారు. ఆనాడు గడిచిన రెండున్నర సంవత్సరాలు స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు జరగకపోవడానికి కారణం ఏంటో కమలాకర్ తెలుపాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ హోదా వచ్చినప్పటికీ 2019 లో బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ సభ్యునిగా గెలిచే వరకు కేంద్ర ప్రభుత్వం నుండి స్మార్ట్ సిటీ కి నిధులు విడుదల రాకపోవడానికి కారణాలు ఏంటో కమలాకర్ చెప్పాలన్నారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్ గెలిచిన తర్వాత మొదటి సారిగా కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ కార్పోరేషన్ కు 196 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ ఇచ్చినప్పటికీ రెండున్నర సంవత్సరాలు కరీంనగర్ కు నష్టం చేసింది ఎమ్మెల్యే గా ఉన్న గంగుల కమలాకర్ కాదా అని ప్రశ్నించారు. బండి సంజయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వం నుండి 196 కోట్లు విడుదల చేసినా సంవత్సరం పాటు ఆ నిధులను కార్పోరేషన్ కు విడుదల చేయకుండా జాప్యం చేసింది మీ రాష్ట్ర ప్రభుత్వం కాదా...? అని ప్రశ్నించారు. పట్టణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ మెంబర్ పని చేస్తున్న బండి సంజయ్ కుమార్ గారికి కార్పోరేషన్ కు నిధులు రావడం లేదని మేయర్ ఉన్న మేము ఆయన దృష్టికి తీసుకెళ్లామని స్పష్టం చేశారు. నిధులు కార్పోరేషన్ కు రాలేదని మా ద్వారా విషయం తెలుసుకున్న సంజయ్ కుమార్ వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఆదేశాలు ఇస్తేనే స్మార్ట్ సిటీ అభివృద్ధి కి నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. దాని తదనంతరం స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని స్పష్టం చేశారు. 2020 కి ముందు కరీంనగర్ నగరం ఎలా ఉండేది



తర్వాత ఎలా మారిందనేది జరిగిన అభివృద్దే సజీవ సాక్షం అన్నారు. స్మార్ట్ సిటీ లో జరిగిన అభివృద్ధి ప్రజలకు కళ్ళ ముందు కనబడుతుంటే గంగుల కమలాకర్ నేను చేశానంటూ జబ్బలు చరుచుకొవడం చాలా విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు. కేంద్ర ప్రభుత్వం 429 కోట్లు కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ కు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల చేయకుండ జాప్యం చేసిందని మండి పడ్డారు. బండి సంజయ్ కుమార్ చొరవతో వచ్చిన స్మార్ట్ సిటీ నిధుల నుండి నగర వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపట్టి వరంగల్ కంటే ముందు పనులు పూర్తి చేశామని తెలిపారు. వరంగల్ కార్పోరేషన్ 500 కోట్ల నిధులు వినియోగించుకోలేని స్థితిలో ఉంటే కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ 856 కోట్లు వినియోగించుకొని నగరాన్ని సుంధరంగా మార్చామన్నారు. కేంద్ర ప్రభుత్వం కరీంనగర్ కు స్మార్ట్ సిటీ ఇవ్వడం బండి సంజయ్ కుమార్ వెంట పడి నిధులను విడుదల చేయించడం వల్ల స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులన్ని పూర్తయ్యాయని స్పష్టం చేశారు. మీరు రెండు సంవత్సరాలు పనులను పెండింగ్ పెట్టితే మా పాలకవర్గ ఆయాంలో కొవిడ్ వచ్చినా వెంట పడి అభివృద్ధి పనులు పూర్తి చేయించామని తెలిపారు. కరీంనగర్ నగరం అభివృద్ధి చెందడానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గారి శ్రమ కృషి ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గంగుల కమలాకర్ కేబుల్ బ్రిడ్జ నిర్మాణం చేయించారు.ప్రస్తుతం కేబుల్ బ్రిడ్జ పరిస్థితి ఎలా ఉందని ఒక్క సారి వెల్లి పరిశీలన చేయాలని ప్రశ్నించారు. ప్రజలు బ్రిడ్జ్ పై నుండి ప్రయాణించడానికి భయపడుతున్నారని మండి పడ్డారు. ఇలాంటి పనులు మీరు చేస్తే కరీంనగర్ నగర ప్రజలు కోరిన విధంగా మెచ్చే విధంగా వారికి అవసరమయ్యే విధంగా అభివృద్ధి పనులు చేసిన గొప్ప నాయకులు బండి సంజయ్ అన్నారు. ఎన్నికల్లో మీ అభ్యర్థుల గెలుపు కోసం పోరాటం చేయండి ఎవరికి అభ్యంతరం లేదు కానీ అవాస్తవాలు ప్రజలకు చెప్పే ప్రయత్నం చేయొద్దని హితువు పలికారు. కరీంనగర్ నగరం అభివృద్ధి లో బండి సంజయ్ కుమార్ గారిది ప్రముఖ పాత్ర ఉంటే ఆనాటి మా ఆయంలో ఉన్న పాలకవర్గంది రెండో పాత్ర అని స్పష్టం చేశారు. అధికారులందరిని సమన్వయం చేస్కోని కార్పోరేషన్ ను అభివృద్ధి చేయడంలో మాది ముఖ్య పాత్ర అన్నారు. చేసిన అభివృద్ధి ని చెప్పుకునే హక్కు బండి సంజయ్ కి బరాబర్ ఉందన్నారు. కార్పోరేషన్ లో విలీనం చెందిన గ్రామాల డివిజన్లకు 50 కోట్ల నిధులు తెచ్చి టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించే స్థితిలో బండి సంజయ్ ఉన్నారని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాల కాలంలో శాసనసభ్యులుగా ఉండి కార్పోరేషన్ అభివృద్ధి కోసం ఏం నిధులు తెచ్చారో స్పష్టం



చేయాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల్లో రూపాయి నిధులు తేలేని పరిస్థితి లో మీరుంటే ప్రజలకు సేవ చేయాలి వారి రుణం తీర్చుకోవాలనే ఆలోచనలో బండి సంజయ్ ఉన్నారని తెలిపారు. ప్రజలు చాలా తెలివైన వారని మీ మాటలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. రైల్వేస్టేషన్ అభివృద్ధి చేశాం రైల్వే ఓవర్ బ్రిడ్జ ని తెచ్చాం అమృత్ 2 మరో 200 కోట్లు తెచ్చాం కేంద్ర ప్రభుత్వం నుండి 15 ఫైనాన్స్ నిధులు 100 కోట్లు తెచ్చాం ఇలా చేసిన పనినే ప్రజలకు చెప్పాం తప్పా మీ లాగా చేయని అభివృద్ధిని చెప్పి ప్రజలను మభ్యపెట్టలేదని విరుచుకు పడ్డారు. నగరంలో ప్రజల కళ్ళ ముందు కనబడే పార్కులు, రోడ్లు, డ్రైనేజీలు, వాకింగ్ ట్రాకులు, ఓపెన్ జిమ్మలు, హైలాండ్ జంక్షన్లు, ప్రతి స్మశాన వాటికల అభివృద్ధి లో కూడ బండి సంజయ్ కుమార్ పాత్ర ఉందని తెలిపారు. చేసిన అభివృద్ధి మేము చెబితే మీరు జీర్ణించుకోలేక పోవడం చాలా దుర్మార్గం అన్నారు. చేసిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తించి బారతీయ. జనతా పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో ప్రజలు బీజేపికి మద్దతు తెలిపి అభ్యర్థులను గెలిపించుకోబోతున్నారని తెలిపారు. గంగుల కమలాకర్ అవాస్తవాలు ప్రచారం చేసే పనులు మానుకోవాలని హెచ్చరించారు. ప్రజలందరికి తెలుసు రాబోయే రోజుల్లో కరీంనగర్ అభివృద్ధి కోసం ఏమైనా నిధులు వస్తాయంటే అధి బండి సంజయ్ తో సాధ్యమని తెలుసన్నారు. గతంలో 6 సంవత్సరాలు ఎలాగైతే అభివృద్ధి కొనసాగిందో రాబోయే రోజుల్లో కూడ బండి సంజయ్ కుమార్ చొరవతో అదే అభివృద్ధి కొనసాగుతుందని స్పష్టం చేశారు. దీన్ని జీర్ణించుకోలేకనే ప్రజలకు అవాస్తవాలు చెప్పి మభ్య పెడుతున్నారని... గంగుల కమలాకర్ మీ మాటలు ప్రజలు నమ్మె స్థితిలో లేరని హెచ్చరించారు. మేము బీఆర్ఎస్ పార్టీలో కొనసాగినా మేయర్ గా మేము ఎదుర్కొన్న ఇబ్బందులు మాకు తెలుసని అనాడు కూడ వాస్తవాలు ఏంటో నేరుగా చెప్పామని తెలిపారు. ఆ నాడు డంపింగ్ యార్డు గుట్టలను తరలించాలని ఉన్నతాధికారి నిధులు కేటాయి టెండర్ పిలుస్తే దాన్ని అడ్డుకున్నది ఎవరని ప్రశ్నించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కోసం 50 కోట్లు కేటాయిస్తే అనాడు రాష్ట్ర ప్రభుత్వం డంపు యార్డు కొసం స్థలం కేటాయించకుంటే ఆ నిధులు ఎక్కడ వాడాలని ప్రశ్నించారు. స్థలాలు కేటాయించకుండ అడ్డుకున్నది ఎవరనేది ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైల్వే ఓవర్ బ్రిడ్జ నిర్మాణంలో స్థలసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం దే అయినా స్థల సేకరణ చేయకుండ జాప్యం చేసింది అనాడు ఎవరనేది చెప్పారని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అట్టహాసంగా నియోజకవర్గ స్థాయి సిఎం కప్ ఆటల పోటీలు





**మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు**

**ధర్మ ఘంట, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07:**

సిఎం కప్ – 2025 లో భాగంగా నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు అటహాసంగా నిర్వహించడం జరిగిందని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి గుర్రాల హనుమంతరెడ్డి, అధికారులు, క్రీడాకారులతో కలిసి పోటీల నిర్వహణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుండి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామీణ, మండల స్థాయి పోటీలను పూర్తిచేసుకుని నియోజకవర్గ స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు ఫిబ్రవరి 13వ తేదీన జరగనున్న జిల్లాస్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు మంచిర్యాల నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి దాదాపు 800 మంది క్రీడాకారులు హాజరయ్యారని, వాలీబాల్, కబడ్డీ , ఖో ఖో, ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, యోగా ఇతర క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మండల విద్యాధికారి మాళవిదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రమేశ్, దండేపల్లి మండల విద్యాధికారి మంత్రి రాజు, మంచిర్యాల జిల్లా ఎస్జిఎఫ్ సెక్రెటరీ ఎండి. యాకూబ్, ఖేలో ఇండియా బాక్సింగ్ రాజేష్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమేష్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మైలారం శ్రీనివాస్, వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం నాయకులు రేణి రాజయ్య, కె రామ్మోహన్ రావు, సూర సుదర్శన్, సిరంగి గోపాల్, బెల్లం శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఆర్ శ్రీనివాస్ రెడ్డి, విఠల్, సంతోష్, విజయ్ నందం శ్రీనివాస్, కె జ్యోతి, సాగర్, రోజి వరకుమారి, ఏ వరలక్ష్మి, గుమాస వరలక్ష్మి, సాగర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సేవలందిస్తున్న 108 అంబులెన్స్‌లపై ఆకస్మిక తనిఖీ

**హుజూర్ నగర్ ధర్మఘంట ఫిబ్రవరి 7**

గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న 108 ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ స్టేట్ హెడ్ హెచ్ ఆర్ కిరణ్ కిషోర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లో గల అత్యవసర మందులు, పరికరాలు, ఆక్సిజన్, పలు రికార్డులను పరిశీలించారు.స్టాఫ్‌ను పలు విషయాలు అడిగి తెలుసుకున్న అధికారులు 108 సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని సిబ్బందికి ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ సలీం జిల్లా కోఆర్డినేటర్ శివరాం 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అక్రిడిటేషన్ కార్డుల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్, కలెక్టర్ కుమార్ దీపక్**

**ధర్మ ఘంట, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07:**



అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్, కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్ వెబ్ సైట్ ప్రారంభించడం జరిగిందని, 2026-28 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఫిబ్రవరి 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా యాజమాన్యాలు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కొరకు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని, అట్టి జాబితాలో ఉన్న అభ్యర్థులు ఫిబ్రవరి 9వ తేదీ నుండి https://ipr.telangana.gov.అఅ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.

## ఆహార భద్రతా శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**ధర్మ ఘంట, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07:**



జిల్లాలో ఆహార భద్రత శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారి వాసురామ్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థల నుండి ఆహార భద్రత శాఖ అధికారులు ఆహార నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాలు పరీక్షించాలని తెలిపారు. ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, వివిధ యాజమాన్యాల కింద కొనసాగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పరీక్షించాలని, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థలలో కలిగి ఉన్న ఆహారం కాల పరిమితి, నాణ్యత పరీక్షించాలని, సంబంధిత సంస్థలు కలిగి ఉన్న ధ్రువపత్రాలు పరిశీలించాలని, సరైన పత్రాలు లేని సంస్థలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు శుభ్రత ప్రమాణాలు పాటించేలా అవగాహన కల్పించాలని, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం నమూనాలను సేకరించి పరీక్షించాలని తెలిపారు. ఆహార సంస్థలకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ లను పరిశీలించి కాలపరిమితి ముగిసిన వాటి వివరాలతో సంబంధిత మున్సిపాలిటీ, జిల్లా పంచాయతీ శాఖ కార్యాలయానికి నివేదిక అందించాలని తెలిపారు. కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆహార పదార్థాల నాణ్యత సంబంధించిన ఫిర్యాదుల కొరకు 7981904028 నంబర్ లో సంప్రదించవచ్చని, ఆన్ లైన్ లో https://foscos.fssai.gov.in వెబ్ సైట్ లో సంబంధిత వివరాలతో పాటు ఫోటో అప్ లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆహారం నాణ్యత, ట్రేడ్ లైసెన్స్ లపై ఫిర్యాదు చేయాలనుకునే వారు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఫుడ్ సేఫ్టీ విభాగంలో రాతపూర్వకంగా చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారి మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పోరులో రెబల్స్ రగడ

**(చెన్నూరి అన్వేషి) (ఎగ్జిక్యూటివ్ ఎడిటర్)**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల క్లైమాక్స్ మొదలైంది. పార్టీలు జారీ చేసిన బీ-ఫారాలు ఒకరికి దక్కితే, ఏళ్ల తరబడి పార్టీ కోసం పనిచేసిన తమను విస్మరించారంటూ పలువురు నేతలు స్వతంత్రులుగా జెండా ఎగురవేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6,700 మందిఅభ్యర్థులుతమనామినేషన్లను ఉపసంహరించుకున్నప్పటికీ, ఇంకా 12,900 మందికి పైగా అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇందులో మెజారిటీ అభ్యర్థులు ప్రధాన పార్టీలకు చెందిన రెబల్స్ కావడం గమనార్హం. గెలుపు గుర్రాల కంటే, ప్రత్యర్థి గెలుపును అడ్డుకునే ఓట్ల చీలిక వ్యూహంతో వీరు ముందుకు వెళ్తుండటం పార్టీల గెలుపు అవకాశాలను దెబ్బతీసేలా ఉంది.

**కాంగ్రెస్ కుఅధికార బలంతో పాటు అసమ్మతి సెగ**

అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ సమస్య అత్యధికంగా కనిపిస్తోంది. ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని భావించిన ఆశావాహులు టికెట్ ఆశించారు. కానీ ఇటీవల ఇతర పార్టీల నుంచి చేరిన వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై పాత క్యాడర్ భగ్గుమంటోంది. ఉదాహరణకు జగిత్యాలలో సీనియర్ నేత జీవన్ రెడ్డి , ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య టికెట్ల కేటాయింపు వివాదం రచ్చకెక్కింది. ఇలాంటి పరిస్థితులే మెదక్, గద్వాల వంటి చోట్ల కూడా కనిపిస్తున్నాయి. బీ-ఫారాల పంపిణీలో జరిగిన జాప్యం , సమన్వయ లోపం వల్ల కాంగ్రెస్లో రెబల్స్ సంఖ్య పెరిగిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**ప్రతిపక్షంలోఉన్న బీఆర్ఎస్ లోనూ అంతర్గత కుమ్ములాటలు**

ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారాయి. పార్టీని నమ్ముకుని ఉన్న స్థానిక నేతలు, టికెట్ దక్కని పక్షంలో తమ రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని భావించి బరిలోకి దిగారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా సొంత పార్టీ వారే భారీగా నామినేషన్లు వేశారు. కొందరు నేతలు ఇతర పార్టీల నుంచి వచ్చిన విమర్శలకు కౌంటర్ ఇవ్వడం కంటే, సొంత పార్టీ అభ్యర్థులనే టార్గెట్ చేయడం అధిష్టానాన్ని ఆందోళనకు గురి చేస్తోంది. క్రమశిక్షణ చర్యల హెచ్చరికలు జారీ చేసినా చాలా మంది వెనక్కి తగ్గకపోవడం గమనార్హం.

**కమలంలోనూ ముదిరిన అసంతృప్తి బీజేపీలోనూ తప్పని రెబల్స్ బెడద .**

కేంద్రంలో అధికారంలో ఉండటం, రాష్ట్రంలోనూ పుంజుకుంటున్నామన్న ధీమాతో ఉన్న బీజేపీలోనూ రెబల్స్ బెడద తప్పలేదు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ పకడ్బందీగా అభ్యర్థులను ఎంపిక చేసినప్పటికీ, కొన్ని చోట్ల ఆర్ఎస్ఎస్ బ్యాక్గ్రౌండ్ ఉన్న వారికి కాకుండా కొత్తగా చేరిన వారికి టికెట్లు ఇచ్చారన్న ఆరోపణలు వస్తున్నాయి. దీంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు రెబల్స్ పై సీరియస్ అయ్యారు. నామినేషన్లు ఉపసంహరించుకోని వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అయినప్పటికీ, నిజామాబాద్, అదిలాబాద్ వంటి ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థులకు రెబల్స్ గట్టి పోటీ ఇస్తున్నారు.

**ఈ రెబల్స్ ఎవరికొంప ముంచుతారో ఎవరికి వరం అవుతారోనన్న ఆసక్తి?**

ఈ రెబల్స్ ప్రభావం వల్ల బహుముఖ పోటీ నెలకొంది. విజేతను నిర్ణయించే మేజారిటీ ఓట్లు ఈ స్వతంత్రుల ఖాతాలోకి వెళ్లే ప్రమాదం ఉంది. కేవలం 100 నుండి 500 ఓట్ల తేడాతో గెలుపోటములు నిర్ణయమయ్యే మున్సిపల్ వార్డుల్లో, ఈ రెబల్స్ చీల్చే 50 ఓట్లు కూడా ఫలితాన్ని తారుమారు చేస్తాయి. దీనివల్ల కొన్ని చోట్ల ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓడిపోయి, స్వతంత్రులు కింగ్ మేకర్లుగా లేదా విజేతలుగా అవతరించే అవకాశం ఉంది. ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్లో ఈ రెబల్స్ ఎవరి కొంప ముంచుతారో, ఎవరికి వరం అవుతారో తేలిపోనుంది

ధర్మఘంట

# హైదరాబాదీలపై సల్ఫర్ డయాక్సైడ్ పిడుగు. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం!!



హైదరాబాద్ ఊపిరి ఆగుతుందా! ఐఐటీ కాన్పూర్ నివేదిక? కాలుష్య నియంత్రణ మండలి అభ్యర్థన మేరకు ఐఐటీ అధ్యయనం నగరంలోపలి కంటే శివారు ప్రాంతాల్లో కాలుష్యం తక్కువ చెన్నూరి అన్వేషి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ హైదరాబాద్ ఊపిరి ఆగుతుందా? అంటే అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇందుకు ఇటీవల ఐఐటీ కాన్పూర్ విడుదల చేసిన నివేదికనే నిదర్శనం. హైదరాబాద్ నగరం వ్యాప్తంగా సల్ఫర్ డయాక్సైడ్ కాలుష్యం విపరీతంగా పెరిగిందని ఐఐటీ కాన్పూర్ తన అధ్యయనంలో పేర్కొంది.

రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్ ఊపిరి ఆగుతుందా? అంటే అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇందుకు ఇటీవల ఐఐటీ కాన్పూర్ విడుదల చేసిన నివేదికనే నిదర్శనం. హైదరాబాద్ నగరం వ్యాప్తంగా సల్ఫర్ డయాక్సైడ్ కాలుష్యం విపరీతంగా పెరిగిందని, దీనికి వాహనాలు, పరిశ్రమలే ప్రధాన కారణమని ఐఐటీ కాన్పూర్ తన అధ్యయనంలో పేర్కొంది. కాలుష్య నియంత్రణ మండలి అభ్యర్థన మేరకు ఐఐటీ కాన్పూర్ ఈ అధ్యయనం చేపట్టింది.

సాధారణంగా హైదరాబాద్ నగరం లోపలి కంటే శివారు ప్రాంతాల్లో కాలుష్యం తక్కువగా ఉంటుంది. కానీ, శివారు ప్రాంతాలైన ఔటర్ రింగ్ రోడ్డు వంటి చోట్ల నగరంలో కంటే అధిక కాలుష్యం ఉండటం గమనార్హం. ఐఐటీ కాన్పూర్ అధ్యయనం ప్రకారం ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో రోజుకు 18,101 కిలోల సల్ఫర్ డయాక్సైడ్ విడుదల అవుతున్నట్లు తేలింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇది 10,701 కిలోలుగా నమోదైంది. కంటికి కనిపించని, వాసన తెలియని ఈ సల్ఫర్ డయాక్సైడ్. ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఊపిరి పీల్చినప్పుడల్లా జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. గ్రేటర్ హైదరాబాద్‌లో 91శాతం వాహనాల నుంచి, ఓఆర్ఆర్‌లో 92శాతం పరిశ్రమల నుంచి వెలువడుతున్నట్టు పేర్కొంది. ఇంత మొత్తంలో విడుదలవ్వడం గాలి నాణ్యతతో పాటు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం ఉంటుందని చెప్పడం ఆందోళన కలిగిస్తోంది.

**ఆరోగ్యంపై సల్ఫర్ డయాక్సైడ్ ప్రభావం**

ఆస్తమా, బ్రాంకైటిస్, సీవోపీడీ వంటి శ్వాస సంబంధిత వ్యాధులు పెరగడం, ఇప్పటికే ఉన్నవారిలో తీవ్రత పెరుగుతుంది. కళ్లు, ముక్కు, గొంతు మంట, దగ్గు, శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది. దీర్ఘకాలిక ప్రభావంతో ఊపిరితిత్తుల పనితీరు మందగించే ప్రమాదముంది

పరిశ్రమల్లో ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ పద్ధతిని అనుసరించాలి. కాలం చెల్లిన పాత వాహనాలను బ్యాటరీ వాహనాలుగా మార్చాలి. ఎలక్ట్రిక్ కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు వినియోగించేలా ప్రోత్సాహం ఇవ్వాలి. ఓఆర్ఆర్ సమీపంలోని పరిశ్రమల్లో ఉద్గారాల నియంత్రణకు స్క్రబ్బర్లను తప్పనిసరి చేయడంతో పాటు నిరంతరం తనిఖీ చేయాలి.

# వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం...





**ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**అధికారం ఉన్నప్పుడు పనులు చేయలేని వాళ్లు... ఇప్పుడు ఏం అభివృద్ధి చేస్తారు...**

**ప్రతిపక్ష పార్టీలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూటి ప్రశ్న**

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 7 ధర్మ ఘంట**

వైరా మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కోరుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4 వార్డు నిమ్మ తోట శ్రావణి . 7 పణితి సైదులు . 9. కట్ల సంతోష్ 17 బత్తుల సుమతి. 18 గోరింట్ల శ్రీదేవి .19. వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి చింత నిప్పు సులోచన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే రామదాసు నాయక్ జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పీసీసీ కార్యదర్శి కట్ల రంగన్నతో కలిసి వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే రామదాసు నాయక్ కు అభ్యర్థులకు ప్రజలు అడుగడుగున జననీరాజనాలు పలికారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించే బాధ్యత మాది అని ప్రజలు నినాదాలు చేయడంతో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వివిధ వార్డులలోని ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు పనులు చేసే వారికి మాత్రమే ప్రజల నుండి ఇటువంటి మద్దతు ఉంటుందని ఎప్పుడు ప్రజలు అటువంటి వారి పక్కనే నిలుస్తారని అటువంటి వారిని కోరుకుంటారని ఆయన అన్నారు ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం మంత్రులు ప్రజలను పట్టించుకోలేదని అందుకే గడిల పాలనను బద్దలు కొట్టి ప్రజా పాలన తెచ్చుకున్నారని ప్రజా పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కోరిక మేరకు సామాన్య పేద మధ్యతరగతి వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ఆయన అన్నారు కొందరు ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు కళ్ళు తెరిచారని అధికారంలో ఉన్నప్పుడు కళ్ళు మూసుకుపోయి అహంకారంతో ప్రజలను పట్టించుకోని వాళ్ళు ఇవాళ ఎన్నికలు రాగానే మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసేందుకు చూస్తున్నారని. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి పనులు చేయని వాళ్ళు ఇవాళ ఇన్చార్జిలుగా వచ్చి ఏం పనులు చేస్తారని ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపిస్తారని ఆయన సూటిగా ప్రశ్నించారు. మాజీ మంత్రి బాకీ కార్డు పేరుతో ప్రజలకు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అటువంటి అబద్ధపు మాటలు ప్రజలు నమ్మరని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేస్తామని ప్రజలకు బాకీ ఉన్న మాట వాస్తవమని త్వరలోనే మిగిలిన పథకాలు కూడా అమలు చేస్తామని కానీ అధికారం లేనివాళ్లు ఐపి పెట్టి పోయిన వాళ్ళు దివాలా తీసిన వాళ్ళు వైరా మునిసిపాలిటీలో ఏమి అభివృద్ధి పనులు చేస్తారో చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఇందిరమ్మ ఇల్లు ఉచిత కరెంటు రైతులకు రుణమాఫీ పండించిన వరి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేశామని పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే చూసి ఓర్వలేక తిరిగి అధికారం రాదని మనోవేదనతో కారు కూతలు కూస్తున్నారని ఈనెల 13వ తేదీన వచ్చే ఎన్నికల ఫలితాలతో ఆ నోరు మూసుకోవాల్సి వస్తుందని ఫలితాల తర్వాత నాయకులు కంటికి కూడా కనపడని ఆయన అన్నారు నూటికి నూరు శాతం వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు. మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సూతకాని జైపాల్. యువజన విభాగం అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖమ్మం మీరా ఎస్ కే బీభా. వేముల రత్నాకర్ కట్ల నాగరాజు చెరుకూరి కిరణ్ పాణ్యం భాస్కర్ గుత్తికొండ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య సేవలను మరింత మెరుగుపరచాలి.






**పీ.హెచ్.సిలో ప్రసూతి సంఖ్య పెంచాలి.**

**వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.**

**ధర్మఘంట, ఫిబ్రవరి 07, కరీంనగర్:**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజా ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వివిధ సామాజిక ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమకూర్చిన అధునాతన పరికరాలను ఉపయోగిస్తూ రోగులకు మరింత విస్తృత సేవ అందించాలన్నారు. ఆస్పత్రుల్లో ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత మందుల వివరాల బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గైనకాలజీ, పిల్లల వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో గర్భిణీలు, శిశువులకు సేవలు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. శుక్రవారం సభలకు వైద్యాధికారులు హాజరై ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు లభించే ఉచిత పరీక్షలు, మందులు, చికిత్స పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా ప్రభుత్వాసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచవచ్చని సూచించారు. అతిగా బరువు తక్కువ ఉన్న చిన్నారులను గుర్తించి ఎన్.ఆర్.సికి రిఫర్ చేయాలన్నారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆస్పత్రులకు అత్యవసరంగా కావలసిన ఇతర పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో రోగుల అటెండర్లు కూర్చునేందుకు బెంచీలు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వయసును బట్టి చిన్నారులకు, శిశువులకు ఇవ్వాల్సిన అన్ని రకాల టీకాలను సమయం ప్రకారం ఇవ్వాలని ఆదేశించారు. టీకాల సమయం విషయంలో తల్లిదండ్రులను అప్రమత్తం తెలిపారు. ఇమ్యునైజేషన్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీబీ పరీక్షల సంఖ్య పెంచి జబ్బు ఉన్న వారిని గుర్తించాలని, మందులు అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి సనా, జి.జి.హెచ్ ఆర్.ఎం.ఓ నవీన ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ హలీం ఘుమఘుమలు
## రూ.1000 కోట్ల టర్నోవర్ దాటేనా?



**గల్లీగల్లీకో హలీంబట్టిదర్శనం**

**భాగ్యనగరమంతా హలీం సందడి**

గతేడాది రంజాన్ సీజన్‌లో రూ.800 కోట్ల టర్నోవర్ దాటిన నేపథ్యం

ఒక్కో హలీం సెంటర్‌లో రూ. 2 లక్షల వరకు బిజినెస్ జరిగే అవకాశం

సుమారు లక్ష మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి

చెన్నూరి అన్వేషి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ రంజాన్ పండుగసమీపిస్తుండడంతో హైదరాబాద్ నగరంలో గల్లీ గల్లీకో హలీం బట్టి దర్శనమిస్తోంది. నగర వ్యాప్తంగా హలీం సందడి మొదలైంది. దీంతో భాగ్యనగరమంతా హలీం ఘుమఘుమలు గుప్పిస్తున్నాయి. ఈ క్రమంలో హలీంను ఆరగించేందుకు హైదరాబాదీలు ఆరాటపడుతున్నారు. హలీంతో పాటు షీర్ ఖుర్మా, షహీ తుక్డా, కద్దూకాఖీర్ వంటి వంటకాలను ఆరగించేందుకు నగర ప్రజలు సిద్ధమయ్యారు. అయితే ఈ ఏడాది రంజాన్ పండుగ నేపథ్యంలో హలీం అమ్మకాల టర్నోవర్ రూ. 1000 కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గతేడాది రూ.800 కోట్ల టర్నోవర్ ఉండగా, ఈ సీజన్‌లో రూ.1000 కోట్లకు పైగా వ్యాపారం సాగే అవకాశాలున్నట్లుగా వ్యాపారులు చెబుతున్నారు. గత రంజాన్ సీజన్‌లో 50 లక్షల ప్లేట్ల హలీం విక్రయాలు జరిగాయి. ఈ సారి ఆ సంఖ్య 60 లక్షల పేట్లకు చేరుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇక పేరొందిన హలీం సెంటర్లలో రోజుకు 25 వేల కిలోల హలీం తయారు చేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొంటున్నారు. గల్లీలతో పాటు ఆయా సెంటర్లలోని హలీం కేంద్రాల్లో రోజుకు 200 కిలోల వరకు విక్రయాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఇలా సగటున రోజుకు ఒక్కో హలీం సెంటర్‌లో రూ. 2 లక్షల వరకు బిజినెస్ జరిగే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. రంజాన్ సీజన్‌లో సుమారు లక్ష మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తోంది. రోజువారీ కూలీలు, పాకశాస్త్ర నిపుణులు, డెలివరీ బాయ్‌లుగా ఎంతో మంది యువకులు ఉపాధిని పొందుతారు. వీటిలో పనిచేసే ఒకరికి రోజూ రూ.800-1000 వరకు చెల్లిస్తారు.

## బాధితులకు భరోసా..
## షాపుల పునర్నిర్మాణానికి డిప్యూటీ సీఎం హామీ..





**ఖమ్మం/ ఫిబ్రవరి 7 వైరా ధర్మ ఘంట**

గత ఐదేళ్ల క్రితం వైరా రింగ్ రోడ్డు సెంటర్ విస్తరణలో భాగంగా తమ ఉపాధిని కోల్పోయి రోడ్డున పడ్డ చిన్న వ్యాపారులకు త్వరలోనే విముక్తి కలగనుంది. శనివారం వైరా పర్యటనలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రింగ్ రోడ్ సెంటర్ బాధితులతో ముచ్చటించారు.

**ఎమ్మెల్యే చొరవతో చేరిన ఫిర్యాదు**

స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఈ సమస్యను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా షాపులను తొలగించడంతో, అనేక కుటుంబాలు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నాయని ఆయన వివరించారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు భట్టి విక్రమార్క స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి వారి బాధలను అడిగి తెలుసుకున్నారు.

**తిరిగి షాపుల నిర్మాణం..**

బాధితుల గోడు విన్న ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. నష్టపోయిన వ్యాపారులకు ప్రభుత్వ పరంగా పూర్తి మద్దతు ఉంటుందని, అక్కడ తిరిగి షాపులు నిర్మించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిర్వాసితుల హర్షం: ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న తమ సమస్య పరిష్కారానికి హామీ లభించడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాజీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్. వర్తక సంఘం నాయకులు మిట్టపల్లి రాఘవరావు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ల పాటి సీతారాములు వేముల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించొద్దని వినతి పత్రం అందజేత




**ధర్మఘంట తుంగతుర్తి ప్రతినిధి సూర్యాపేట**

జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించొద్దని డిమాండ్ చేస్తూ శనివారం అఖిలపక్షల ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ సంక్షేమ సంఘం అసిస్టెంట్ సెక్రెటరీ కయీమ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తుంగతుర్తి ప్రాంతంలో సరైన వసతులు లేవనే సాకుతో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను వేరే ప్రాంతానికి తరలిస్తామంటే ఊరుకునేలేదని హెచ్చరించారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే స్పందించి పాఠశాలకు నూతన ప్రభుత్వ భవనాన్ని మంజూరు చేయాలని సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మల్లెపాక సాయిబాబా, తడకమళ్ళ రవికుమార్, గొపగాని రమేష్, నారాయణదాసు నాగరాజు, ఉప్పుల నాగమల్లు బొజ్జ సాయికిరణ్, సాయి కృష్ణ, మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓ మహాత్మా మమ్ము మన్నించు... తెల్లాపూర్ ఘటనతో తేలిపోయింది...!

తెలంగాణ రాష్ట్రంలోని తెల్లాపూర్ గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని పట్ట పగలే దాడి చేసి ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన ఘటనతో ఈ దేశం ఎటు పయనిస్తుందో తేటతెల్లమైంది. ఓ మహాత్మా మమ్ము మన్నించు. పూలే విగ్రహానికి జరిగిన ఈ దురాగతం మన భారతీయ సమాజంలో ఇంకా పాతుకుపోయిన కులవివక్షకు మరియు కుల అసహనానికి ప్రత్యక్ష సాక్ష్యంగా, సమాజానికి మచ్చ తెప్పించిన ఘటనగా చరిత్రలో నిలిచిపోనుంది. పోలీసుల సమక్షంలోనే ఈ దుండగులు తమ దుర్మార్గాన్ని ప్రదర్శించడం అంటే కేవలం ఒక విగ్రహ ధ్వంసం మాత్రమే కాదు. ఇది సామాజిక సంస్కర్తల ఆశయాలపై, దళిత-బహుజన సమాజ ఐక్యతపై చేసిన దాడిగా చూడాలి. ఇటువంటి దుండగులను 'కులమత ఉన్మాదులు' అని పిలవడం కూడా తక్కువే అవుతుంది. వీరు సమాజానికి విషపూరితమైన రాజకీయ ఆయుధాలుగా మారి, 'డివైడ్ అండ్ రూల్' వ్యూహాలతో బహుజనుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రదారులుగా పరిగణించాలి.

**ఈ ఘటనలో పోలీసుల పాత్ర అత్యంత విమర్శనీయం**

విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన వారిని అరెస్టు చేయకుండా, పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించి చూస్తూ ఉండటం విమర్శలకు తావిస్తుంది. తెలంగాణలో ఇటువంటి ఘటనలు కొత్తేమీ కాదు. గతంలో వరంగల్‌లో పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంఘటనలు మర్చిపోవద్దు.

అయితే, పోలీసుల ముందే ఇటువంటి దాడులు జరగడం, అధికార యంత్రాంగంలోని కులవివక్షను ప్రశ్నిస్తుంది. ఇది కేవలం ఒక గ్రామ సమస్య కాదు, మన రాజ్యాంగంలోని సమానత్వ ఆశయాలపై జరిగిన దాడి. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజ మార్పుకు చేసిన త్యాగాలు అపారమైనవి 19వ శతాబ్దంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన పూలే, మహిళలు మరియు దళితుల విద్యకు పునాది వేశారు. 1848 లో దళిత బాలికల కోసం మొదటి పాఠశాల స్థాపించారు. సత్యశోధక్ సమాజ్ ద్వారా కులవివక్షను ఎదిరించారు. వేదాల పవిత్రతను ప్రశ్నించి, శూద్రులు మరియు అతిశూద్రుల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేశారు. ఆయన త్యాగం కేవలం వ్యక్తిగతం మాత్రమే కాదు, సమాజాన్ని మార్చడానికి చేసిన నిరంతర పోరాటం. ఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి, సమాజం నుంచి ఎదుర్కొన్న అవమానాలు, బహిష్కరణలు బహుజనుల స్వేచ్ఛ కోసం చేసిన బలిదానాలు. కానీ, సమాజం ఎటు పోతుందో ఈ సమాజంలో కొందరు పూలేకు ఇస్తున్న 'గౌరవం' ఏమిటి? అంటే విగ్రహాల ధ్వంసం, ఇంకు చల్లడం వంటి దుర్మార్గపు చర్యలు కనిపిస్తున్నాయి. అందుకే పూలే అంటే అసహనం మరియు భయం పెరిగిపోయింది. పూలే ఆలోచనలు కులవ్యవస్థను కూల్చేవి, అవి ఇంకా కొందరిని భయపెడుతుండడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. వీరికి బహుజన ఐక్యతను దెబ్బతీసే కుట్రలు చేయడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ సమాజాల మధ్య విభేదాలు సృష్టించడం ద్వారా, ఆధిపత్య కులాలు తమ ఆధిపత్యాన్ని కాపాడుకోవాలనుకుంటున్నాయి. ఈ ఘటనతో అది నిజమని తేలిపోయింది.

**దుండగులను ఎందుకు అరెస్టు చేయలేదు?**

కళ్ళ ముందే ఇంత పాశవికంగా ఆ మహాత్ముని విగ్రహాన్ని కూల్చేందుకు తెగబడితే అక్కడే ఉన్న పోలీసులు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు? భారత సమాజానికి పూలే చేసిన అన్యాయం ఏమిటి? ఎందుకు ఆ మహానుభావుడిపై పనిగట్టుకొని దాడి చేసే పనికి పూనుకున్నారు? వారి కుట్ర వెనుక దాగి ఉన్న కుతంత్రం ఏమిటి? ఇంత జరిగినా ఎందుకు ఆ అరాచక ముఠాను అదుపులోకి తీసుకోలేదు? అలాంటి వారిని ఉపేక్షిస్తే దేశంలో విచ్ఛిన్నకర శక్తులు విచ్చలవిడిగా సంచరించే ప్రమాదం ఉంది. ఈ సమాజం మారాలంటే ఈ సమాజం మారాలంటే ముఖ్యంగా



బడుగు, బలహీన వర్గాలైన బహుజనుల్లో మార్పు రావాలి. అందరూ పూలే ఆశయాలను అమలు చేయాలి, ఆ మహాత్ముడు లేకుంటే ఈ సమాజాలకు విద్య, సమానత్వం, కులవివక్ష నిర్మూలన వంటి అంశాలు ఇప్పటికీ ఎదుర్కొనే పరిస్థితి ఉండేది. ఆయన చేసిన మహోన్నత పోరాటం వల్లనే కనీసం ఇప్పుడు ఆ వర్గాలు మనుషులుగా గుర్తించబడుతున్నారు. అయినా ఇంకా సమాజంలో వాటి వాసనలు పోలేదు. అందుకే పూలే పోరాటం ఇంకా ముగియలేదు. ఇప్పటికైనా దేశంలోని బహుజనులు ఐక్యమై, ఈ దురాగతాలను ఎదిరించాలి. లేకపోతే, సమాజం యొక్క మార్పు ఎన్నేళ్లు అయినా కలలాగే మిగిలిపోతుంది. ఇకనైనా మేలుకోండి మహనీయుల ఆశయ సాధన కోసం అడుగులో అడుగు వేయండి.

**గంట సోమన్న, సీనియర్ జర్నలిస్ట్.**

# చట్టాలపై అవగాహనతోనే సురక్షిత సమాజం.

**ధర్మఘంట, ఫిబ్రవరి 07, కరీంనగర్:**

చట్టాల పట్ల అవగాహన లేని కారణంగా చాలా మంది నేరాల బాట పడుతున్నారని, విద్యార్థి దశ నుంచే న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే సురక్షిత సమాజం ఏర్పాటవుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు పిలుపునిచ్చారు. కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామంలోని తెలంగాణా మోడల్ స్కూల్‌లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఆదేశాలతో 'న్యాయ విజ్ఞాన సదస్సు' ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకుంటూనే, పౌర బాధ్యతలను నెరవేర్చాలని వారు సూచించారు. న్యాయం కేవలం ధనవంతులకే కాదని పేదలకు కూడా అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సలహాలు, సహాయం అందిస్తుందని వివరించారు. సదస్సులో పాల్గొన్న ప్యానల్ న్యాయవాదులు పలు అంశాలపై ప్రసంగించారు. మత్తు పదార్థాల సేవనం ఒక సామాజిక రుగ్మత అని న్యాయవాదులు పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాల వల్ల విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం సరదా కోసం మొదలయ్యే అలవాటు, చివరకు నేరాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఎన్.డి.పి.ఎస్ చట్టంలోని సెక్షన్ల గురించి వివరిస్తూ, మత్తు పదార్థాల రవాణా చేసినా లేదా వినియోగించినా బెయిల్ రావడం కష్టమని, కఠిన కారాగార శిక్షలు ఉంటాయని స్పష్టం



మాట్లాడుతున్న పానెల్ న్యాయవాది బొజ్జ శ్రీలక్ష్మి



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు ఏ. కిరణ్ కుమార్

చేశారు. విద్యార్థులు అటువంటి అలవాట్లకు దూరంగా ఉంటూ, తమ స్నేహితులను కూడా చైతన్యపరచాలని కోరారు. ప్రస్తుత స్మార్ట్ ఫోన్ యుగంలో ఆన్‌లైన్ నేరాలు పెరిగిపోతున్నాయని న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ నేరగాళ్లు రకరకాల ఆశలు చూపి బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్నారని, ఓటిపి లు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సోషల్ మీడియాలో అపరిచితుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా విద్యార్థినులు వ్యక్తిగత ఫోటోలను ఇంటర్నెట్‌లో పెట్టేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఒకరిని కించపరుస్తూ పోస్ట్‌లు పెట్టినా, అసభ్యకర సందేశాలు పంపినా ఐటి చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. సైబర్ వేధింపులకు గురైతే తక్షణమే '1930' నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ర్యాంకుల కోసం, మార్కుల కోసం తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని, ఇది వారి ఎదుగుదలకు ఆటంకమని న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. మానసిక ఒత్తిడిని జయించడానికి క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అవసరమని వివరించారు. వైఫల్యం ఎదురైనప్పుడు పిరికిపంద చర్యలకు పాల్పడకుండా, సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. ప్రణాళికాబద్ధమైన చదువు, క్రీడలు, మరియు పెద్దల సలహాలు తీసుకుంటే ఒత్తిడిని అధిగమించి అద్భుతమైన విజయాలు సాధించవచ్చని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉంటేనే అనుకున్న విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. సదస్సు తమకు ఎంతో జ్ఞానాన్ని అందించిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానంతరం అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు పెరుక రంగయ్య పటేల్, చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి, ఏ. కిరణ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్, కొడిమ్యాల శ్రీనివాస్, ప్యానెల్ న్యాయవాదులు కీర్తి శ్రీధర్, బొజ్జ శ్రీలక్ష్మి, అశ్విని, యస్. ప్రవీణ్ కుమార్, ఏ.వెంకటేష్, కే.ఆనంద్ భాస్కర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రచారంలో 20 వార్డులో దూసుకుపోతున్న.. ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు..

**20వ వార్డు అభ్యర్థి ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు సన్మానిస్తున్న వార్డు సభ్యులు..**

**గెలుపు దిశగా దూసుకుపోతున్న 20 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి..**


**ఖమ్మం/ ఫిబ్రవరి 7 వైరా/ ధర్మ ఘంట**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు 20 వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారలో ఆమెకు మంచి స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా ఉండ్రు వరలక్ష్మి మాట్లాడుతూ ప్రజాసేవ లక్ష్యంగా ముందడుగు తో సేవ అనేది మాటల్లో కాదు ఆచరణ చూపించాలని నమ్మకంతో ప్రజల మధ్య జీవిస్తూ ప్రజల కోసమే పనిచేస్తూ ఇప్పుడు ప్రజల ఆశీస్సులతో ఎన్నికల ద్వారా మరింత విస్తృతంగా సేవ చేయలేని సంకల్పంతో 20 వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా ముందుకు వస్తున్నానని ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో సేవ చేయటానికి ఒక మార్గం లభిస్తుందని ఆశతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని నన్ను ప్రతి ఒక్కరు ఆశీర్వదించి మీ పవిత్రమైన ఓట్లను హస్తం గుర్తుపై వేసి నన్ను గెలిపించాలని ఆమె ఓటర్లను కోరుతున్నారు. సామాజిక కార్యకర్తగా లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవలు అందించి సేవా విలువలను ప్రవేశపెట్టాలని లక్ష్యంతో ఎన్నికల్లో పాల్గొంటున్నానని ఆమె తెలిపారు సేవ అనేది మాటల్లో కాదు ఆచరణలో చూపించాలి అనే నమ్మకంతో గత లైన్స్ క్లబ్ ద్వారా ప్రజల మధ్య జీవిస్తూ ప్రజల కోసమే పని చేస్తున్నాని ఇప్పుడు 20వ వార్డులో ప్రజల ఆశీస్సులతో మున్సిపల్ ఎన్నికల ద్వారా మరింత విస్తృతంగా సేవ చేయాలనే సంకల్పంతో పోటీ చేస్తునాని ఉండ్రు వరలక్ష్మి తెలిపారు. ప్రజల ఆశీస్సులు తప్పక లభిస్తాయని 20వ వార్డు ప్రజలు విశ్వసించి మద్దతు లభిస్తుందని ఆశిస్తున్నాను వరలక్ష్మి



తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యువత





## నేడు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకోవాలి...

**జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి**

**ఫిబ్రవరి 8న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్..**

**ఖమ్మం/ ఫిబ్రవరి 7 ధర్మ ఘంట**



మున్సిపాలిటీల పరిధిలో ఓటరుగా నమోదై ఉండి, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న జిల్లా, ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు (ఫిబ్రవరి 8న) ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మునిసిపాలిటీల పరిధిలో కేటాయించిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఖమ్మం రూరల్ ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, మధిర మున్సిపాలిటీలో మధిర ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, కల్లూరు మున్సిపాలిటీలో కల్లూరు జిహెచ్ఎస్ లో, వైరా మున్సిపాలిటీలో వైరా తహసీల్దార్ కార్యాలయంలో, సత్తుపల్లి మున్సిపాలిటీలో సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమకు కేటాయించిన కేంద్రాలలో తప్పనిసరిగా హాజరై పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత శాఖాధికారులు ఈ సమాచారాన్ని తమ శాఖ సిబ్బందికి అత్యవసరంగా తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## మాయమాటలతో మోసం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ...





**ఎన్నికల్లో బీఆర్ఎస్ ను దీవించండి**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్**

**ధర్మఘంట, ఫిబ్రవరి07, రామగుండం :**

కాంగ్రెస్ అబద్దపు హామీలతో అధికారం లోకి వచ్చి ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నదని, ఆరు గ్యారంటీలు ఏమయ్యాయని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ 48, 9, 39,11, 43, 42,13, 55, 57 డివిజన్ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ ప్రజలను మెసం చేసి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. మెసం కాంగ్రెస్ పార్టీ డిఎన్ఎలో ఉందన్నారు. రామగుండం రాక్షస పాలన నడుస్తోందని పెద వ్యాపారులు ఇల్లను కుల్చి వారిని రోడ్డుపై పడేశారన్నారు. గత రెండు సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గం లో జరిగింది విధ్వంసం ప్రశ్నిస్తే కేసులు ఎదిరిస్తే బెదిరింపులేనని ఇక్కడ జరిగింది ఎమిలేదన్నారు. రామగుండం లో నియంత పాలన పోవాలంటే బీ.ఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమవుతుందన్నారు. రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ నియంతలగా వ్యవహరిస్తూ ఎన్నికల్లో గెలువలేక బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీసులతో బెదిరింపులు చేస్తూ విత్ డ్రాలు చేయుంచారన్నారు. అబద్దాలకు మెసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ సర్కార్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇవ్వడం అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్ పార్టీకి పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్యబట్టారు. ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ ని అభ్యర్థులను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు గోపు అయులయ్య యాదవ్ పెంట రాజేష్ నడిపెల్లి మురళీధర్ రావు పర్లపల్లి రవి నారాయణదాసు మారుతి పార్టీ అభ్యర్థులు కోలుగూరి సాయి కుమార్, కటుకు స్వప్న, మెరుగు చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ.**

**ధర్మఘంట, ఫిబ్రవరి07, రామగుండం:**

రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల సౌలభ్యార్థం ఎన్టిపిసి టీ టీ ఎస్ ఎంప్లాయీ డెవలప్మెంట్ సెంటర్ లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్ లో మొదటి రోజైన శనివారం అన్ని డివిజన్ లకు కలిపి 116 ఓట్లు పోలయ్యాయి . ధరఖాస్తు చేసుకున్నవారితో పాటు కొత్తగా ధరఖాస్తు చేసుకునే వారు సైతం ఆఖరి రోజైన ఫిబ్రవరి 8 ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్ సందర్శించి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కోరారు.

